www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల : 5.00

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి :1 | సంచిక : 352 | శుక్రవారం | 31 మే 2024




భారత్-పాక్ టీ20 పోరుకు ఉగ్ర ముప్పు 8 లో..



# రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ

## ఆమోదించినట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన

### రాష్ట్రం ఆవిర్భవించి జూన్ 2 నాటికి పదేండ్లు పూర్తి

### దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

### జూన్ 2న గీతాన్ని జాతికి అంకితం చేస్తామని సీఎం వెల్లడి

హైదరాబాద్, ప్రజానావ: 'జయ జయహే తెలంగాణ' గేయాన్ని ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి ఈ ఏడాది జూన్ 2వ తేదీ నాటికి పదేండ్లు పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేం దుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదే వేడుకల సందర్భంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని జాతి కి అంకితం చేస్తామని చెప్పారు. ఉద్యమ కాలంలో అందరినీ ఉర్రూతలూగించిన తెలంగాణ ఖ్యాతిని చాటిన ఈ గీతాన్ని భవిష్యత్తులో తరతరాలు పాడుకు నేలా, అందరి ఆమోదంతో రాష్ట్ర గీతంగా ఆమో దించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

మిగతా 2 లో

## తెలంగాణ రాజముద్ర విడుదల వాయిదా




- మార్పులతో కొత్త లోగో తయారు చేసిన ప్రభుత్వం
- 2న విడుదల చేసేందుకు ఏర్పాట్లు
- చివరి నిముషంలో వాయిదా వేస్తూ ప్రకటన
- హడావిడి నిర్ణయం తీసుకోరాదని రేవంత్ ఆలోచన

2 లో..



## రాజముద్రలో చార్మినార్ తొలగింపు

2 లో..

- చార్మినార్ వద్ద బీఆర్ఎస్ ఆందోళన
- రేవంత్ సర్కార్ మూర్ఖపు నిర్ణయాలని కేటీఆర్ విమర్శ



## కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం

- రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు రావాలని పిలుపు
- స్వయంగా ఆహ్వాన లేఖను పంపిన ముఖ్యమంత్రి
- హర్కర వేణుగోపాల్‌కు కేసీఆర్ బాధ్యతల అప్పగింత

2 లో..



## విత్తన కంపెనీలు సక్రమంగా పనిచేయాలి

- అవసరమైన విత్తనాలను జిల్లాలకు సరఫరా చేయాలి
- యూనివర్సిటీ పరిశోధనల ప్రకారం విత్తనాల సరఫరా
- అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

3 లో..



## అగ్నివీర్ పథకం రద్దు చేస్తాం

2 లో..

- యథావిధిగా జవాన్ల నియామకం
- ఒడిశా ప్రచారంలో రాహుల్ వెల్లడి



## నేను మీ కుమారుడిని..

ఒడిశా, మే 30 : ఒడిశాలో ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఒడిశాలోని కేంద్రపరాలో ప్రధాని ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన ఓ బహిరంగ సభలో ఓ వృద్ధురాలి కాలును ప్రధాని మోడీ మొ క్కారు. ఆమె కాలుపై మోడీ తన తలను పెట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ ఫొటోను బీజేపీ తన ట్విట్టర్ అకౌంట్‌లో పోస్ట్ చేసింది. 'నేను మీ సేవకుడ్ని, నేను మీ కుమారుడి ని' అని ట్యాగ్ చేసింది. మోడీని మరోసారి ప్రధానిని చేద్దామని రాసుకొచ్చింది..



## ప్రచారం ముగిసింది..

- దేశవ్యాప్తంగా ముగిసిన పార్లమెంటు ఎన్నికల ప్రచారం
- జూన్ 1న జరగనున్న చివరి దశ పోలింగ్
- 57 లోక్ సభ నియోజకవర్గాలకు పోలింగ్

2 లో..



## జూన్ 3 నుంచి 19 వరకు బడిబాట

- తేదీలను రీ షెడ్యూల్ చేసిన విద్యాశాఖ
- ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా చర్యలు

3 లో..



## ఆదిలాబాద్‌లో పత్తి రైతుల ఆందోళన


- విత్తనాల కోసం మూడోరోజూ రోడ్డెక్కిన రైతులు
- పంజాబ్ చౌక్‌లో ఆందోళనతో ట్రాఫిక్ జామ్
- రైతులకు న్యాయచేస్తామని అధికారుల హామీతో విరమణ

7 లో..



## తెలంగాణలో రెండ్రోజుల్లో వర్షాలు

వాతావరణ శాఖ వెల్లడి 3 లో..



## ఎన్నికల ప్రచారంలో మోడీ అనేక ఉల్లంఘనలు

- 421సార్లు మతపరమైన, విభజనవాద వ్యాఖ్యలు
- ధ్యానం చేస్తే జ్ఞానం రాదంటూ ఎద్దేవా
- జూన్ 4న ప్రత్యామ్నాయ ప్రభుత్వానికి తీర్పు
- సమావేశంలో మల్లికార్జున ఖర్గే

2 లో..

## తెలంగాణ రాజముద్ర
# విడుదల వాయిదా

- మార్పులతో కొత్త లోగో తయారు చేసిన ప్రభుత్వం
- 2న విడుదల చేసేందుకు ఏర్పాట్లు
- చివరి నిముషంలో వాయిదా వేస్తూ ప్రకటన




**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ కొత్త లోగో అంటే అధికారిక రాజముద్ర ఖరారు అయ్యిందని, దానిని దశమ వార్షికోత్సవంలో విడుదల చేయాలని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. దీనిని ప్రస్తుతానికి వాయిదా వేయాలని సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. దీనిపై పూర్తిగా చర్చించి, తుదిరూపు ఇవ్వాలని ఆలోచిస్తున్నారు. హడావిడి నిర్ణయం తీసుకోరాదన్న ఆలోచనలో ఉన్నారు. లోగో దాదాపు ఖరారయ్యిందని గత 24 గంటలుగా హడావుడి జరిగింది. వరుసగా సిఎం రేవంత్ సమావేశాలు పెట్టి చర్చించారు. అదిగో ఇదిగో రిలీజ్ అంటూ కాంగ్రెస్ నేతల ప్రచార మడావిడి కనిపించింది. ఇక సోషల్ వీరిడియాలో అయితే ఇదిగో ఇదే ఫైనల్ లోగో అని ఫొటోలు తెగ వైరల్ అయ్యాయి. అయితే.. తెలంగాణ కొత్త రాజముద్ర ఆవిష్కరణ వాయిదా పడిరది. తొలుత జూన్ 2 విడుదల చేయాలని భావించిన కాంగ్రెస్ సర్కార్ ఇప్పుడు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. జూన్ 2న కాకుండా మరో రోజున ఈ కార్యక్రమం చేపట్టాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. దీనిపై ఉన్నతాధికారులు సీఎం రేవంత్ రెడ్డితో సంప్రదింపులు జరుపుతున్నారు. అయితే.. తెలంగాణ గీతం మాత్రమే జూన్ 2నే యధావిధిగా విడుదల చేస్తారని తెలుస్తోంది. అయితే ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు, తెలంగాణ ప్రజల్లో ఓ వర్గం నుంచి వస్తున్న వ్యతిరేకతతో ప్రభుత్వం పునరాలోచనలో పడిరదనే వాదన కూడా గట్టిగానే నడుస్తోంది. కొత్త లోగోలో కాకతీయ తోరణం, చార్మినార్ స్థానంలో అమరవీరుల స్థూపానికి రేవంత్ రెడ్డి సర్కార్ అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది. చట్టానికి, న్యాయానికి, ధర్మానికి ప్రతీకల్కైన మూడు సింహాల లోగోను పైభాగంలో పొందుపరిచినట్లు కొన్ని చిత్రాలు నెట్టింట్లో వైరల్ అయ్యాయి. ఈ లోగోనే రేవంత్ ప్రభుత్వం దాదాపు ఖరారు చేసిందని వార్తలు వచ్చాయి. మొత్తం 40కిపైగా డిజైన్లను ప్రభుత్వం పరిశీలించగా.. ఒక్కటి మాత్రం ఖరారు చేసిందని టాక్. మరో రెండు రోజుల్లో అవతరణ ఉత్సవాల నేపథ్యంలో రిలీజ్ చేయాలని నిర్ణయించినప్పటికీ వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడం జరిగింది. రాజకీయ పార్టీల నేతలతో భేటీ తర్వాత రాష్ట్ర చిహ్నాన్ని ఖరారు చేసే అవకాశం ఉన్నట్లు ప్రచారం సాగింది.

# రాజముద్రలో చార్మినార్ తొలగింపు

- చార్మినార్ వద్ద బీఆర్ఎస్ ఆందోళన
- రేవంత్ సర్కార్ మూర్ఖపు నిర్ణయాలని కేటీఆర్ విమర్శ

**ఖైరతాబాద్, ప్రజానావ:** తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన కొత్తలోగోలో చార్మినార్ తొలగించడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటి రామారావు ఆందోళనకు దిగారు. పార్టీ శ్రేణులతో కలసి చార్మినార్ వద్దనిరసన చేపట్టారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పుల నేపథ్యంలో మాజీ మంత్రులు పద్మారావు గౌడ్, రాజయ్య, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, పార్టీ నాయకులతో కలిసి చార్మినార్ వద్ద కేటీఆర్ నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నగర ప్రగతి కనిపించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పుల ప్రతిపాదన దృష్ట్యా భారాస నేతలు చార్మినార్ వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. కేసీఆర్ పేరు కనిపించకుండా ప్రభుత్వం మూర్ఖపు నిర్ణయాలు తీసుకుంటోంది. రాజకీయ కక్షతోనే మార్పు చేస్తోంది. రాష్ట్ర చిహ్నంలో చార్మినార్‌ను తొలగించడం హైదరాబాదీలను విస్మరించడమే. అమరవీరుల స్థూపం, తెలంగాణ సాంస్కృతిక చిహ్నాలను చేర్చితే అభ్యంతరం లేదు. చిహ్నంలో కాకతీయ తోరణం, చార్మినార్‌ను తొలగించడం మూరపు నిర్ణయమే కాగలదని విమర్శించారు. హైదరాబాద్ ఐకాన్‌గా చార్మినార్ ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందింది. తెలంగాణ ఉద్యమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనలేదు. అందుకే కేసీఆర్ పెట్టిన గుర్తులు మార్చాలని ఆయన చూస్తున్నారు. లోగో మార్పుపై భారాస తరఫున నిరసన కార్యక్రమాలు చేపడతాం అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూరపు నిర్ణయాలు తీసుకుంటున్నదని, వాటిని అంగీకరించేది లేదని కేటీఆర్ అన్నారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో తెలంగాణ సాధించుకున్నామని చెప్పారు. పదేండ్లలో సాధించిన ప్రగతిని కాదని కాంగ్రెస్ సర్కార్ మొండి వైఖరి అవలంబిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..లోగో నుంచి కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశ పూర్వకంగా రాజముద్రను మారుస్తున్నదని చెప్పారు. హైదరాబాద్ అంటే అందరికీ గుర్తొచ్చేది చార్మినారని తెలిపారు. ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించొద్దని సూచించారు. కాగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే మార్పు చేస్తున్నదని తెలిపారు. రాజముద్రను ఇంత అత్యవసరంగా మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. లోగోలో చార్మినార్‌ను తొలగించడం అంటే హైదరాబాదీలను అవమానించడమేనన్నారు. అధికారిక చిహ్నంలో మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపడతామని హెచ్చరించారు. అమర వీరుల స్థూపాన్ని రాజముద్రలో పెట్టినంత మాత్రాన.. కాంగ్రెస్ పార్టీ వల్ల అమరులైన వారి తల్లిదండ్రులు సంతోషపడరని చెప్పారు. సోనియా గాంధీ బలి దేవత అని చెప్పిన రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ రేపటి రోజున ఎన్ని కార్యక్రమాలు పెట్టినా మర్చిపోలేని విషయం ఏంటంటే వేలాది మంది మృతులకి కారణమైన ఆ పార్టీని ప్రజలు క్షమించరని స్పష్టంచేశారు. ఇకపోతే తెలంగాణ అధికారిక చిహ్నంలో మార్పులు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది.. చిహ్నంలో మార్పులు చేర్పులపై కసరత్తులు జరుగుతున్నాయి.. ప్రజలు, ప్రజాజీవితం, ప్రజాస్వామ్యం, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, అమరుల త్యాగం తదితర అంశాలు ప్రతిబింబించేలా దీనిని రూపొందించేందుకు రేవంత్ సర్కార్ నిర్ణయించింది.. అయితే, అంతకుముందున్న చిహ్నంలోని చార్మినార్, కాకతీయ కళాతోరణాన్ని తొలగిస్తారనే ప్రచారం జరుగుతుండటంతో బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. తెలంగాణ చిహ్నం మార్పుపై గురువారం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలు తెలుపుతోంది. హైదరాబాద్ చార్మినార్ దగ్గర జరిగిన నిరసనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. అంతకుముందు రాష్ట్ర చిహ్నం నుంచి చార్మినార్ ను తొలగించడంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. చార్మినార్ దశాబ్దాల తరబడి హైదరాబాద్‌కు ఐకాన్‌గా ప్రపంచంలోనే గుర్తింపు పొందిందని.. నగరం గురించి ఎవరైనా ఆలోచిస్తే వారు ప్రపంచ వారసత్వ హోదా పొందేందుకు అన్ని అర్హతలున్న చార్మినార్ గురించి ఆలోచించకుండా ఉండలేరని చెప్పారు. కానీ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పనికిరాని కారణాలను సాకుగా చూపుతూ చార్మినార్‌ను రాష్ట్ర అధికారిక ముద్ర నుంచి తొలగించాలని భావిస్తోందంటూ ఎక్స్ లో రాశారు

# కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం

- రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు రావాలని పిలుపు
- స్వయంగా ఆహ్వాన లేఖను పంపిన ముఖ్యమంత్రి
- హర్కర వేణుగోపాల్‌కు కేసీఆర్ బాధ్యతల అప్పగింత

**హైదరాబాద్, ప్రజానావ:** రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు రావాలని మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి గురువారం ఆహ్వాన లేఖ రాశారు. జూన్ 2వ తేదీన ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల అధికారిక కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఆహ్వానిస్తూ కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా లేఖ రాశారు. లేఖను స్వయంగా కేసీఆర్‌కు అందించాలని ప్రభుత్వ సకాహాదారు ప్రోటోకాల్ ఇన్‌చార్జ్, హర్కర వేణుగోపాల్, ప్రోటోకాల్, డైరెక్టర్ అరవింద్ సింగ్‌లకు బాధ్యతలు అప్పగించారు. కేసీఆర్‌ను స్వయం గా కలిసి ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందించేందుకు కేసీఆర్ సి బ్బందితో అధికారులు చర్చలు జరిపారు. కేసీ ఆర్ గజ్వేల్ ఫామ్‌హౌస్‌లో ఉన్నారని ఆయన సిబ్బంది తెలిపారు. అక్కడకు వెళ్లి స్వయంగా ఆహ్వాన పత్రిక, లేఖను అందించేందుకు హర్కర వేణుగోపాల్, డైరెక్టర్ అరవింద్ సింగ్ ప్రయత్నిస్తున్నారు.

# ఆమోదించినట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన

(మొదటిపేజీ తరువాయి)



తెలంగాణ కవి, రచయిత అందెశ్రీ ఇరవై ఏండ్ల కిందట రాసిన ఈ గీతాన్ని యథాతథంగా అమోదించినట్లు ప్రక టించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి సంగీతంతో పాటు స్వరాలు కూర్చారు. సచివాలయంలో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్? కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖతో పాటు మాజీ మంత్రి జానారెడ్డి, ప్రొఫెసర్ కోదండరాంతో పాటు కవి అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణి, సీపీఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబ శివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ బిల్లును ఆమో దించినప్పుడు సభలో ఉన్న మాజీ ఎంపీలు, ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్ర గీతంతో పాటు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకల నిర్వహణపై చర్చించారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రెండు వర్షన్లలో తయారు చేశారు. 2.30 నిమిషాల నిడివితో ఒక వర్షన్, 13.30 నిమిషాల నిడివితో పూర్తి వర్షన్ రూపొందించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆలపించేందుకు వీలుగా పూర్తి గేయంలో ఉన్న మూడు చరణాలతో రెండున్నర నిమిషాల నిడివితో సంక్షిప్త గేయం ఉంటుందని సీఎం ప్రకటించారు. ఈ రెండిరటినీ రాష్ట్ర గీతంగానే పరిగణిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కీరవాణి సంగీత సారథ్యంలోని యువ గాయనీ గాయకుల బృందం ఆలపించిన ఈ గీతం అందరినీ అలరించింది. తెలం గాణ పునర్నిర్మాణంలో భాగంగా తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందని, అందులో భాగంగానే రాష్ట్రానికి సంబంధించిన సంక్షిప్త రూపం టీఎస్ ను టీజీగా మార్చినట్లు సీఎం తెలిపారు. వాహనాల రిజిస్ట్రేషన్ నెంబ ర్లతో పాటు అన్ని ప్రభుత్వ సంస్థలు టీజీగా మార్పు చేశామ న్నారు. కేబినెట్ లో తీసుకున్న నిర్ణయం మేరకే రాష్ట్ర గీతాన్ని ఆమోదించటం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం అధి కారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని నిర్ణయం జరిగిందని సీఎం చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళాకారుల నుంచి దాదాపు 500 నమూనాలు తమకు అందినట్లు సీఎం చెప్పారు. ఇంకా నమూనాలన్నీ చర్చల దశలోనే ఉన్నాయని, చిహ్నానికి సంబంధించిన తుది రూపమేదీ ఇంకా ఖరారు కాలేదని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహానికి సంబం ధించి కూడా తుది నిర్ణయమేది జరగలేదని, కళాకారులు వివిధ నమూనాలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. కొత్త చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాలకు సంబంధించి అపోహ లు, తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా తెలంగాణ ప్రతిష్ఠను ఇనుమడిరచేలా, భావి తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా తమ కార్యాచరణ ఉంటుందని చెప్పారు.

# జూన్ 1న కాశీ ప్రజలు కొత్త రికార్డును సృష్టించాలి

- మీరు వేసే ఒక్కో ఓటు నన్ను మరింత బలపరుస్తుంది
- ఓటర్లందరూ పోలింగ్ లో పెద్ద ఎత్తున పాల్గొనాలి
- విశ్వనాథుని కృప వల్లే కాశీకి ప్రాతినిథ్యం వహిస్తున్నా
- గంగా నది నన్ను అక్కున చేర్చుకున్నది
- ప్రధాని మోడీ వీడియో సందేశం
- వారణాసి లోక్‌సభ నుంచి ప్రధాని మోడీ పోటీ



**న్యూఢిల్లీ, మే 30:** దేశంలో లోక్ సభ ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. లోక్ సభ ఎన్నికల 7వ దశ పోలింగ్ జూన్ 1న జరగనున్నది. ఈ నేపథ్యంలో వారణాసి ఓటర్లకు ప్రధాని మోదీ వీడియో సందేశం పంపారు. ‘మీరు వేసే ఒక్కో ఓటు నన్ను మరింత బలపరుస్తుంది. జూన్ 1న కాశీ ప్రజలు కొత్త రికార్డును సృష్టించాలి. ఓటర్లందరూ ఇళ్ల నుంచి బయటకు వచ్చి పోలింగ్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలి. భక్తి, శక్తి, విరక్తికి ప్రతీక కాశీ. వారణాసి ప్రపంచానికి సాంస్కృతిక రాజధాని. సంగీతం, శాస్త్రాలకు కాశీ నిలయం. విశ్వనాథుని కృప వల్లే కాశీకి ప్రాతినిథ్యం వహిస్తున్నాను. గంగా నది నన్ను అక్కున చేర్చుకున్నది’ అంటూ ఆ వీడియో సందేశంలో ప్రధాని మోదీ పేర్కొన్నారు. వారణాసి లోక్ సభ స్థానం నుంచి ప్రధాని మోదీ పోటీ చేస్తున్నారు. కాగా, లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ఇప్పటివరకు ఆరు దశల్లో పోలింగ్ పూర్తి అయ్యింది. 7వ దశ పోలింగ్ జూన్ 1న జరగనున్నది. ఎనిమిది రాష్ట్రాలు, మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో మొత్తం 57 పార్లమెంట్ నియోజకవర్గాలకు పోలింగ్ జరగనున్నది. ఈ పోలింగ్ లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. హిమాచల్ ప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార?ండ్ మరియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో పోలింగ్ జరగనున్నది. ఉత్తర ప్రదేశ్, పంజాబ్ నుంచి 13 స్థానాలకు, పశ్చిమబెంగాల్ నుంచి 9 స్థానాలకు, బీహార్ నుంచి 8 స్థానాలకు, ఒడిశా నుంచి 6 స్థానాలకు, హిమాచల్ ప్రదేశ్ నుంచి 4 స్థానాలకు, జారండ్ నుంచి 3 స్థానాలకు, చండీగఢ్ నుంచి ఒక్కో స్థానానికి పోలింగ్ జరగనున్నది. ఇప్పటివరకు మొదటి దశలో 102 నియోజకవర్గాల్లో 66.14 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. రెండో దశలో 88 నియోజ కవర్గాల్లో 66.71 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మూడో దశలో 94 నియోజకవర్గాల్లో 65.68 శాతం పోలింగ్ నమోద్కెంది. నాలుగో దశలో 96 నియోజకవ ర్గాల్లో 69.16 శాతం పోలింగ్ నమోద్కెంది. ఐదో దశలో 49 నియోజకవర్గాల్లో 62.2 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఇక ఆరో దశలో 57 నియోజకవర్గాల్లో 61.98 శాతం పోలింగ్ నమోద్కెంది. 2024 లోక్ సభ ఎన్నికల ఫలితాలు జూన్ 4న విడుదల కానున్నాయి. కాగా.. పంజాబ్‌లోని హెూషియార్‌పూర్‌లో లోక్‌సభ ఎన్నికలు-2024 కోసం ప్రధాని నరేంద్ర మోదీ తన చివరి ర్యాలీని నిర్వహించారు. సిక్కులపై కీలక ప్రకటన చేసిన మోదీ, అయోధ్యలో రామ జన్మస్థలం కోసం సిక్కులు మొదటి యుద్ధం చేశారన్నారు. మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని దేశ ప్రజలు నిర్ణయించుకున్నారని ప్రధాని మోదీ చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించి మోదీ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టబోతోందని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికలు-2024కి సంబంధించి ఏడోవ, చివరి దశ ఓటింగ్ జూన్ 1న జరుగుతుంది. ఈరోజుతో అంటే గురువారం ఎన్నికల ప్రచారం నిలిచిపోనుంది. పంజాబ్‌లోని హెూషియార్‌పూర్‌లో చివరి దశలో ఓటింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలోనే ప్రధాని నరేంద్ర మోదీ తన చివరి ర్యాలీని ఇక్కడే నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పంజాబ్ మన భారతదేశానికి గుర్తింపు అని, ఇది మన గురువుల పుణ్యభూమి అని అన్నారు. అంతేకాదు అయోధ్యలో రామ జన్మభూమి కోసం తొలి యుద్ధం చేసింది సిక్కులే అని అన్నారు. నేడు దేశంలో ఆకాంక్షలు కొత్తవి, అంచనాలు కొత్తవి, విశ్వాసం కొత్తవి అని ప్రధాని అన్నారు. దశాబ్దాల తరవాత అలాంటి సమయం రాగానే సంపూర్ణ మెజారిటీతో కేంద్ర ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టబోతోందన్నారు. ప్రతి భారతీయుడి ‘అభివృద్ధి చెందిన భారతదేశం’ అనే కల త్వరలోనే నేరబోతుందన్నారు అందుకే ప్రతి దేశస్థుడు మనల్ని ఆశీర్వదిస్తున్నారన్నారని గుర్తు చేశారు. మోదీ ప్రభుత్వాన్ని మరోసారి ఏర్పాటు చేయాలని దేశప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని ఆయన అన్నారు. మోదీ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టబోతోంది. 21వ శతాబ్ది భారతదేశానికి బలమైన ప్రభుత్వం అవసరమని ప్రధాని అన్నారు. శత్రువును ఓడిరచగల బలమైన ప్రభుత్వం ఏర్పాటు కావల్సిన అవసరముందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఇప్పటికే రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసిందని ప్రధాని మోదీ తెలిపారు. వచ్చే ఐదేళ్లలో ఎలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవాలో కూడా నిర్ణయించామన్నారు. 125 రోజుల రోడ్‌మ్యాప్ సిద్ధంగా ఉందన్నారు. వారణాసి ఎంపీగా కాశీని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానన్నారు. మధ్యప్రదేశ్‌లో రవిదాస్ ఆలయానికి శంకుస్థాపన చేయడం నాకు దక్కిందని ప్రధాని అన్నారు. అయోధ్యలో రాముడి ఆలయాన్ని నిర్మించాం. మహర్షి వాల్మీకి విమానాశ్రయాన్ని నిర్మించామన్న మోదీ, ఆదంపూర్ విమానాశ్రయానికి గురు రవిదాస్ పేరు పెట్టాలని కోరుకుంటున్నానన్నారు. ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఇది అమలులోకి వస్తుందన్నారు. అలాగే కాంగ్రెస్‌తో పాటు ఆమ్ ఆద్మీ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు ప్రధాని మోదీ. రెండు పార్టీలు అవినీతిలో కూరుకుపోయాయని అన్నారు. ఇండి కూటమి స్వార్థ రాజకీయాలు దేశానికి చాలా నష్టాన్ని కలిగించాయని ప్రధాని అన్నారు. ఓటు బ్యాంకు విషయంలో సీఏఏను భారత కూటమి వ్యతిరేకిస్తోంది. ఓటు బ్యాంకు కోసం రామమందిరాన్ని వ్యతిరేకిస్తూనే ఉన్నారు. ప్రతిపక్షాలు మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఎమర్జెన్సీ సమయంలో రాజ్యాంగాన్ని ఉక్కిరిబిక్కిరి చేశారు. 1984లో జరిగిన అల్లర్లలో సిక్కుల మెడకు టైర్లు కట్టి తగులబెట్టారని మోదీ గుర్తు చేశారు. దళితులు, వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను ఎవరూ తీసుకోరని ప్రధాని మోదీ మరోసారి స్పష్టం చేశారు. రిజర్వేషన్లకు సంబంధించి భారత కూటమి ఉద్దేశాలు ప్రమాదకరమైనవన్న మోదీ. దళితులు, వెనుకబడిన తరగతుల నుంచి రిజర్వేషన్లు లాక్కొని ముస్లింలకే ఇవ్వాలని చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ అవినీతికి తల్లి. అవినీతిలో కాంగ్రెస్ డబుల్ పీహెచ్‌డీ చేసినట్లు తెలుస్తోంది. అవినీతిలో కూరుకుపోవడానికి కాంగ్రెస్‌కు 60 ఏళ్లు పట్టిందని ప్రధాని అన్నారు. ఢల్లీ మద్యం కుంభకోణం ప్రపంచానికి తెలిసిందేనని కేజ్రీవాల్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# ప్రేమించలేదని యువతిని నరికి చంపిన ప్రేమోన్మాది

**ఏలూరు, ప్రజానావ:** ప్రేమిస్తున్నానంటూ వెంటపడటమే కాకుండా తన ప్రేమను నిరాక రించడంతో ఆ యువతిని కత్తితో దారుణంగా నరికి చంపిన ఘటన ఆంధ్రప్రదేశ్‌లో ఏలూరు లో చోటుచేసుకుంది. ఏలూరు నగరంలోని ఎమ్మార్సీ కాలనీకి చెందిన జక్కుల రత్న గ్రేస్ అనే యువతిని తొట్టిబోయిన ఏసురత్నం అనే యువకుడు కొంతకాలంగా ప్రేమిస్తున్నానం టూ వెంటపడుతున్నాడు. ఈ క్రమంలో మధ్యా హ్నం యువతి తన ఇంటి సమీపంలో ఉండగా, ఆమె వద్దకు వచ్చిన ఏసురత్నం మరోసారి యువతిని ప్రేమించాలంటూ వేధించా డు. ఈ క్రమంలో యువతి అతని ప్రేమను నిరాకరించడంతో తన వెంట తెచ్చుకున్న కత్తితో యువతిపై పలుమార్లు దాడి చేశాడు. ఈ ఘటనలో యువతి అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం ఏసు రత్నం కూడా అదే కత్తితో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉంది. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, అతన్ని చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అగ్నివీర్ పథకం రద్దు చేస్తాం

- ఒడిశా ప్రచారంలో రాహుల్ వెల్లడి

**భువనేశ్వర్, మే 30:** అగ్నివీర్ పథకంతో జవాన్లను మజ్దూర్‌గా ప్రధాని మోదీ మార్చారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే.. ఈ అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామని, జవాన్లను మళ్లీ సైనికులుగా మారుస్తామని ఆయన హావిరీ ఇచ్చారు. దాంతో పాటు వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తామని పునరుద్ఘాటించారు. పూరీ జగన్నాథుడు మోదీకి భక్తుడని.. ఇటీవల ఓ బీజేపీ నేత ప్రకటించడం రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలతో ఒడిశా ప్రజలను అవమానించారని మండిపడ్డారు. ఒడిశాలోని భద్రక్ లోక్‌సభ పరిధిలోని సిములియాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఇవాళ రాహుల్ పాల్గొని.. మాట్లాడారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని ఆయన మాటిచ్చారు. ఆహారధాన్యాలపై ఇండియా కూటమి ఎమ్మెస్పీని చట్టబద్ధం చేస్తుందని చెప్పారు. ఒడిశాలో బీజేడీ, బీజేపీ కలిసే పనిచేస్తున్నాయన్న రాహుల్.. కేంద్రం ప్రభుత్వం తనపై 24 పరువు నష్టం, క్రిమినల్ కేసులు పెట్టిందని మండిపడ్డారు. అయినా కాషాయ పార్టీకి వ్యతిరేకంగా పోరాడుతున్నానని చెప్పారు. ఈ రెండు పార్టీలు పేద ప్రజల కోసం పనిచేయట్లేదని.. కేవలం ధనవంతుల కోసమే పనిచేస్తున్నాయని మండిపడ్డారు. ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాట్కెన తరువాత.. రైతులు, నిరుద్యోగులు, యువకులు, మహిళల కోసం ప్రత్యేక పథకాలు ప్రవేశపెడతామని రాహుల్ చెప్పారు. ఉపాధి కూలీల రోజు కూలీని రూ.250 నుంచి రూ.400కి పెంచుతామని తెలిపారు.

# ప్రచారం ముగిసింది..

**న్యూఢిల్లీ, మే 30:** లోక్ సభ ఎన్నికల ప్రచారం ముగిసింది. లోక్ సభ ఎన్నికల 7వ దశ పోలింగ్ జూన్ 1న జరగనున్నది. ఇదే చివరి దశ పోలింగ్. ఎనిమిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 57 లోక్ సభ నియోజకవర్గాలకు పోలింగ్ జరగనున్నది. ఈ ఎన్నికల్లో ప్రధాని మోదీ సహా పలువురు ప్రముఖులు కూడా బరిలో ఉన్నారు. ప్రధాని మోదీ వారణాసి నుంచి పోటీ చేస్తున్నారు. కాగా, కొద్దిసేపటి క్రితం ప్రధాని మోదీ వారణాసి ఓటర్లకు వీడియో సందేశం పంపించిన విషయం తెలిసిందే. కాగా, బీహార్, హిమాచల్ ప్రదేశ్, యూపీ, పంజాబ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార?ండ్ మరియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో పోలింగ్ జరగనున్నది. యూపీ, పంజాబ్ నుంచి 13 లోక్ సభ నియోజకవర్గాలకు, పశ్చిమ బెంగాల్ నుంచి 9 లోక్ సభ నియోజకవర్గాలకు, బీహార్ నుంచి 8 లోక్ సభ నియోజకవర్గాలకు, ఒడిశా నుంచి 6 లోక్ సభ నియోజకవర్గాలకు, హిమాచల్‌ప్రదేశ్ నుంచి 4 లోక్ సభ నియోజక వర్గాలకు, జార?ండ్ నుంచి 3 లోక్ సభ నియోజక వర్గాలకు, చండీగఢ్ నుంచి ఒక లోక్ సభ నియోజక వర్గానికి పోలింగ్ జరగనున్నది. లోక్ సభ ఎన్నికలను మొత్తం ఏడు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆరు దశల్లో లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఇటీవలే జరిగిన 6వ దశలో 57 నియోజకవర్గాల్లో 61.98 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఐదో దశలో 49 నియోజకవర్గాల్లో 62.2 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. నాలుగో దశలో 96 నియోజకవర్గాల్లో 69.16 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మూడో దశ పోలింగ్‌లో 94 నియోజకవర్గాల్లో 65.68 శాతం పోలింగ్ నమోద్కెంది. రెండో దశలో 88 నియోజకవర్గాల్లో 66.71 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఇక మొదటి దశలో 102 నియోజకవర్గాల్లో 66.14 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మొత్తం ఏడు దశల్లో జరిగిన పోలింగ్ కు సంబంధించిన ఫలితాలు జూన్ 4న విడుదల కానున్నాయి. అయితే, ఇప్పటికే ఇటు బీజేపీ, ఇండియా కూటమి తామే కేంద్రంలో అధికారంలోకి రాబోతున్నామంటూ పేర్కొన్న విషయం తెలిసిందే.

## ఎన్నికల ప్రచారంలో
# మోడీ అనేక ఉల్లంఘనలు

- 421సార్లు మతపరమైన, విభజనవాద వ్యాఖ్యలు
- ధ్యానం చేస్తే జ్ఞానం రాదంటూ ఎద్దేవా
- జూన్ 4న ప్రత్యామ్నాయ ప్రభుత్వానికి తీర్పు
- సమావేశంలో మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ, మే 30 :** ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగాల్లో 421 సార్లు మతపర, విభజనవాద వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. కులమతాల ఆధారంగా ఓట్లు అభ్యర్థించకూడదని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ.. వాటిని ఉల్లంఘించారన్నారు. అయినా ఇసి ఎలాంటి చర్యలు తీసుకోలదేన్నారు. తాము కొన్ని సందర్భాల్లో ఫిర్యాదు చేశామని అన్నారు. లోక్‌సభ ఎన్నికల తుదిదశ ప్రచారానికి చివరిరోజైన గురువారం ఆయన దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జూన్ 4న ప్రత్యామ్నాయ సర్కారు ఏర్పడేలా ప్రజలు తీర్పు ఇస్తారన్న నమ్మకం ఉందని చెప్పారు. గత 15 రోజుల్లో మోదీ తన ప్రసంగాల్లో 232 సార్లు కాంగ్రెస్ పేరును ప్రస్తావించారు. 758 సార్లు సొంత పేరునే తలుచుకున్నారు. నిరుద్యోగ సమస్య గురించి మాత్రం ఒక్కసారి కూడా మాట్లాడలేదని ప్రధాని ప్రచార తీరును ఖర్గే ఎండగట్టారు. స్పష్టమైన ఆధిక్యంతో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేస్తూ.. దేశానికి సమ్మిళిత, జాతీయవాద ప్రభుత్వాన్ని అందిస్తామన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి మరోసారి అవకాశమిస్తే ప్రజాస్వామ్యాన్ని అంతం చేయడం ఖాయమనే అభిప్రాయం ప్రజల్లోనూ వ్యక్తమవుతోందన్నారు. గాంధీపై సినిమా తీసేవరకు ఆయన గురించి ప్రపంచానికి పెద్దగా తెలియదంటూ మోదీ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని ఖర్గే కొట్టిపారేశారు. గాంధీ గురించి బహుశా ఆయన చదివి ఉండకపోవచ్చు. కానీ, మహాత్ముడు ప్రపంచవ్యాప్తంగా తెలుసు. ఐరాస సహా వివిధ ప్రదేశాల్లో బాపూజీ విగ్రహాలు ఉన్నాయి. ఒకవేళ మోదీకి గాంధీ గురించి తెలియకపోతే.. రాజ్యాంగం గురించి కూడా పెద్దగా తెలియనట్లే. జూన్ 4 తర్వాత ఎలాగో చాలా ఖాళీ సమయం దొరుకుతుంది. అప్పుడు గాంధీ ఆత్మకథ చదివి, ఆయన గురించి తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి చివరి రోజున కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ప్రధాని మోదీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గాంధీజీపై ప్రధాని చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండిరచారు. మహాత్మాగాంధీ గురించి సినిమా చూసిన తర్వాత చాలామంది తెలుసుకున్నారని మోదీ చేసిన వ్యాఖ్యలపై ఖర్గే స్పందిస్తూ.. ప్రధానమంత్రి చదువుకుని ఉంటే ఇలాంటి మాటలు చెప్పువారుకాదన్నారు. ఆయన ప్రకటన ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. గాంధీ గురించి ప్రధానికి తెలియకపోతే రాజ్యాంగం గురించి కూడా తెలియదని అన్నారు. జూన్ 4 తర్వాత మోదీకి ఖాళీ సమయం దొరికితే గాంధీ ఆత్మకథ, సత్యంతో నా అనుభవాలు పుస్తకాలను తప్పక చదవాలన్నారు. ఇకపోతే ప్రధాని మోదీ రాజకీయాలు ద్వేషంతో నిండిపోయాయని ఖర్గే విమర్శించారు. ఈ ఎన్నికలు చిరకాలం గుర్తుండిపోతాయని ఖర్గే పేర్కొన్నారు. దేశంలోని ప్రతి పౌరుడు కుల, మతాలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చి ఓట్లు వేశారన్నారు. మోదీ మాయ మాటలను దేశ ప్రజలు నమ్మలేదన్నారు. జూన్4 తర్వాత కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం రాబోతుందని ఖర్గే తెలిపారు. కన్యాకుమారిలో ప్రధాని మోదీ ధ్యానం చేయడానికి వెళ్లడంపై ఖర్గే ఘాటుగా స్పందించారు. వివేకానంద కేంద్రంలో ధ్యానం చేయడం వల్లనో, గంగలో స్నానం చేయడం వల్లనో విజ్ఞానం లభించదని,చదువుకోవడం ద్వారా జ్ఞానం లభిస్తుందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను మతంతో ముడిపెట్టి బీజేపీ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించిందని ఖర్గే పేర్కొన్నారు. ఎన్నికలకు ముందే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింప చేశారన్నారు. మోదీ ప్రభుత్వం నియంతృత్వం వైపు వెళుతోందని, ఈ ప్రభుత్వం రాజ్యాంగంపై దాడి చేస్తుందని ఖర్గే విమర్శించారు.

# జూన్ 3 నుంచి 19 వరకు బడిబాట

### తేదీలను రీ షెడ్యూల్ చేసిన విద్యాశాఖ
### ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా చర్యలు




**హైదరాబాద్, ప్రజానావ :** తెలంగాణ రాష్ట్రములో బడిబాట కార్యక్రమాన్ని తొలుత జూన్ 1 నుంచి 11వ తేదీ వరకు నిర్వహిం చాలని భావించింది. కానీ ఈ తేదీలను విద్యాశాఖ రీ షెడ్యూల్ చేసింది. బడి బాటలో భాగంగా స్కూల్ ఏజ్ పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్చేలా చూడాల్సి ఉంటుం ది. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా చూడా ల్సి ఉంటుంది. చిన్నారుల ను అంగన్ వాడీ కేంద్రాల్లో కూడా చేర్పించాలని పేర్కొంది. కాగా బడిబాటలో భాగంగా కలెక్టర్ల నుంచి మొదలు డీఈవో, ఎంఈఓ, హెడ్ మాస్టర్, టీచర్ వరకు ప్రతి ఒక్కరికి ఒక్కో బాధ్యత అప్పగించారు. ఇదిలా ఉండగా జూన్ 3 నుంచి జూన్ 11 వరకు బడి బాటలో భాగంగా ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు వీరు పాల్గొనాల్సి ఉంటుంది. జూన్ 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో 11 వరకు కీలకంగా మారనుంది. జూన్ 3న బడి బాటలో భాగంగా గ్రామాల్లో పలు ఆర్గనైజేషన్లతో సమావేశాలు నిర్వహిం చి అడ్మిషన్లు పెరిగేలా చూడాల్సిన బాధ్యత సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, ఏఏపీసీ మెంబర్లు, హెచ్ఎం, టీచర్లు, పేరెంట్స్ పై ఉండనుంది. వచ్చే నెల 4న గ్రామాల్లో డోర్ టు డోర్ ప్రచారం చేపట్టి అడ్మిషన్లు జరిగేలా చేపట్టాల్సి ఉంటుంది. వచ్చేనెల 5 నుంచి 10 వరకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేపట్టి అంగన్‌వాడీ తో పాటు ప్రభుత్వ స్కూళ్లలో అన్ని క్లాసుల వారీగా అడ్మిషన్లు పొందేలా చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. జూన్ 11న గ్రామ సభ నిర్వహించి పాఠశాల మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్చడం వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా వచ్చే నెల 12న పాఠశాల పునఃప్రారం భం కానుంది. 13న ఫౌండేషన్ లిటరసీ ప్రోగ్రామ్, లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రామ్, 14న సామూహిక అక్షరాభ్యాసం, 15న ఇంక్లూజివ్ ఎడ్యుకే షన్ డే అండ్ గర్ల్స్ ఎడ్యుకే షన్ డే, 18న డిజిటల్ క్లాసులు, ప్లాన్‌టేషన్ పై అవేర్ నెస్ కల్పించను న్నారు. 19న స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

# విత్తన కంపెనీలు సక్రమంగా పనిచేయాలి

- అవసరమైన విత్తనాలను జిల్లాలకు సరఫరా చేయాలి
- యూనివర్సిటీ పరిశోధనల ప్రకారం విత్తనాల సరఫరా
- అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, ప్రజానావ :** విత్తన కంపెనీలు ప్రణాళిక ప్రకారం ప్రత్తి విత్తన ప్యాకెట్లను జూన్ 5లోగా జిల్లాలకు చేర్చాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. అదేవిధంగా కొన్ని జిల్లాల్లో ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో ఒక కంపెనీకి చెందిన ఒకే రకమైన విత్తనాలనే రైతులు కోరుతున్నారని తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. అలా కాకుండా యూనివర్సిటీ పరిశోధనల ప్రకారం మార్కెట్లో లభ్యమవుతున్న అన్ని విత్తన హైబ్రిడ్ల దిగుబడి ఒక్కటేనని ఈ విషయాన్ని రైతులందరికీ సంబంధిత కంపెనీలు తెలియజేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లావారి, కంపెనీవారిగా ప్రత్తివిత్తన ప్యాకెట్ల పంపిణీ, కొనుగోలు వివరాలను పరిశీలిస్తామని చెప్పారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ప్రత్తి మరియు పచ్చిరొట్ట విత్తనాలు అవసరం మేరకు ఉన్నాయని తెలిపారు. రైతుల అవసరం మేరకు విత్తనాలను ప్రభుత్వ ఆమోదిత దుకాణాల నుంచి కొనాలని సూచించారు. రైతులు విత్తనాలకు సంబంధించి ప్రతి కొనుగోలు బిల్లులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. పత్తి, పచ్చిరొట్ట లభ్యత, విత్తనాల పంపిణీపై రాష్ట్రస్థాయి అధికారులతో వ్యవసాశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం సవిరీక్ష నిర్వహించారు. నకిలీవిత్తనాల విక్రేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, పోలీసులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలకు వచ్చిన విత్తనాల సరఫరాలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్లు, అధికారులకు ఆదేశించారు. సీడ్ కంపెనీ ప్రతినిధులతో మంత్రి తుమ్మల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... జిల్లాల వారిగా నేటికి 68,16,967 వివిధ కంపెనీల ప్రత్తివిత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మిగతా ప్యాకెట్లు కూడా జూన్ 5వ తేదీలోగా జిల్లాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఇప్పటికే అన్ని జిల్లాల్లో రైతుల అవసరం మేరకు ప్రత్తి, జీలుగ విత్తనాలు పంపిణీ చేసినట్లు వివరించారు. విత్తనాలను జిల్లా కలెక్టర్లు రైతులకు సక్రమంగా చేరేలా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
అదేవిధంగా ఎక్కడ్కెనా రైతులు విత్తనాలు కొనుగోలు చేయడానికి భారీ సంఖ్యలో వస్తే కౌంటరులు ఎక్కువ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇకనుంచి జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులు ప్రతిని త్యం పర్యటిస్తూ విత్తనాల విక్రయ కేంద్రాలు, జీలుగ, జనుము సరఫరా చేసే కేంద్రాల్లో తనిఖీలు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గతవారంలో కురిసిన వర్షాలకు రైతులు దుక్కులు చేసుకొని సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# విత్తనాలు బ్లాక్ మార్కెట్ చేస్తే పీడీ చట్టం ప్రయోగం

- గతేడాదికన్నా మించి అందుబాటులో విత్తనాలు
- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు
- రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా తెలంగాణ అవతరణోత్సవాలు
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ శాంతికుమారి



**హైదరాబాద్, ప్రజానావ:** రాష్ట్రంలో విత్తనాలను బ్లాక్ మార్కెట్‌లకు తరలించి, కృత్రిమ కొరతను సృష్టించే వ్యాపారులపై పీడీ చట్టం కేసులను నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో వానాకాలం పంటలకు విత్తనాల సరఫరా, జూన్ 2వ తేదీన జరిపే రాష్ట్ర అవతరణ ఉత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌కు సంబంధించి గత సంవత్సరం కన్నా అధిక మొత్తంలో వివిధ రకాల పంట విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని సీఎస్ శాంతికుమారి తెలిపారు. విత్తనాల పంపిణీలో ఏవిధమైన ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో అధిక డిమాండ్ ఉన్న పత్తి, సోయా, మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాలు సరిపడా ఉన్నాయని తెలిపారు. వీటితోపాటు జీలుగ విత్తనాలు కూడా కావాల్సినంతగా అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విత్తన వ్యాపారుల గోదాములు, దుకాణాలను తనిఖీ చేయించాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. గోదాములు, విత్తన విక్రయ కేంద్రాల వద్ద పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలను అక్కడే నియమించాలని సూచించారు. జూన్ మాసాంతం వరకు విత్తన విక్రయాలు కొనసాగే అవకాశం ఉన్నందున, జిల్లా కలెక్టర్లు ప్రతి రోజూ విత్తన పంపిణీలపై సవిరీక్షించడంతోపాటు విధిగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించారు. రైతులతో సమావేశమై, సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వారిలో విశ్వాసం కల్పించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి రైతులు వచ్చి ఇక్కడి విత్తనాలు కొనుగోలు చేయకుండా నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. విత్తనాల లభ్యత సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు తెలియ చేయాలన్నారు. తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన రాష్ట్ర సాధన కోసం అమరులైన వారికి నివాళులు అర్పించిన అనంతరం జాతీయ పతాకావిష్కరణ చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ శాంతికుమారి సూచించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖులు, జిల్లా అధికారులను ఆహ్వానించాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమంలో అమర వీరులైన వారి కుటుంబ సభ్యులకు, ఉద్యమ కారులకు జిల్లా కలెక్టర్ల ద్వారా ఆహ్వానం పంపుతున్నట్లు తెలియజేశారు.

# తెలంగాణలో రెండ్రోజుల్లో వర్షాలు

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. హైదరాబాద్ సహా అనేక ప్రాంతాల్లో ఎండలు మండుతున్నాయి. అకాల వర్షాలు ముఖం చాటేయడంతో ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. మళ్లీ గరిష్ఠ ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ తీపికబురు చెప్పింది. రాష్ట్రంలో జూన్ ఒకటి నుంచి మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. జూన్ ఒకటిన భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అలాగే, 2వ తేదీ నుంచి 3వ తేదీ వరకు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. శుక్రవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశాలున్నాయని చెప్పింది. మరో వైపు నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. రుతుపవనాలు లక్షద్వీప్ ప్రాంతం విరీదుగా కేరళలోకి ప్రవేశించాయని పేర్కొంది. రుతుపవనాల విస్తరణకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంది. కర్ణాటక, తమిళనాడులోని కొన్ని భాగాలు, పశ్చిమ బెంగాల్, సిక్కింలోని పలు ప్రాంతాల్లోకి రాబోయే రెండుమూడు రోజుల్లోనే విస్తరి స్తాయని వాతావరణశాఖ తెలిపింది.

# ఫోన్‌ట్యాపింగ్‌పై సీబీఐ విచారణ

- రాష్ట్రమే సీబీఐ విచారణ కోరాలి
- ఢిల్లీలో బీజేపీ నేత ఎన్వీఎస్ ప్రభాకర్ డిమాండ్



**న్యూఢిల్లీ, మే 30 :** తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పై కేంద్ర హోంమంత్రికి రాష్ట్ర బీజేపీ నేతలు ఫిర్యాదు చేయనున్నారు. తెలంగాణలో బయటపడుతున్న గత ప్రభుత్వ కుంభకోణాలపై సీబీఐతో దర్యాప్తు జరపాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. వ్యవహారాన్ని సిబిఐకి అప్పగించేలా రేవంత్ సర్కార్ కేంద్రాన్ని కోరాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా ఎందుకు మీనమే షాలు లెక్కిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ కుంభకోణాలను అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను లాక్కునే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. తెలంగాణలో ప్రతి వారం ఒక్కో కుంభకోణం వెలుగులోకి వస్తోందన్నారు. గత ప్రభుత్వ కుంభకోణాలు బయట పడుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఫోన్ ట్యాపింగ్‌ను రాజకీయంగా ఉపయోగిం చుకునే అవకాశం ఉందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నా రు. పౌరసరఫరాల శాఖలో జరిగిన అక్రమాలు వెలుగు లోకి వస్తున్నాయన్నారు. అక్రమాలు, కుంభకోనాలు వెలుగులోకి వస్తున్నా సీబీఐ దర్యాప్తును రాష్ట్ర ప్రభుత్వం కోరకపోవడాన్ని ప్రభాకర్ తప్పుపట్టారు. సివిల్ సప్లైస్ కుంభకోణాన్ని సీబీఐతో దర్యాప్తు జరపాలన్నారు. అనేక ప్రముఖులు, జడ్జీలు ఫోన్ ట్యాపింగ్ అయ్యాయని వార్తలు వచ్చాయన్నారు. దుబ్బాక ఎన్నికల సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ట్యాపింగ్ చేశారని, డీజీపీపై ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీఎం రేవంత్ రెడ్డి చాలా తేలికగా తీసుకున్నట్లు కనిపిస్తోందన్నారు. రాష్ట్ర అవతరణ వేడుక లకు సోనియాగాంధీని పిలవడంపై రాష్ట్ర బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. వందల మంది బలిదానాలకు సోనియా గాంధీ యే కారణమని, తెలంగాణ ప్రజలకు సోనియాగాంధీ క్షమాపణలు చెప్పి దశాబ్ది వేడుకలకు రావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహి స్తున్నపుడు అప్పటి ప్రధాని,పార్లమెంట్‌లో మద్దతు ఇచ్చిన పార్టీలను ఎందుకు ఆహ్వానించడం లేదని ఆయన ప్రశ్నిం చారు. తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన పార్టీలను ఆహ్వానించనప్పుడు అది పార్టీ కార్యక్రమం అవుతుందన్నా రు. బండి సంజయ్, కిషన్ రెడ్డి సహా అనేక మంది బీజేపీ నేతల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయని, ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ దర్యాప్తు లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గతంలో డ్రగ్స్,పేపర్ లీకేజీల, నయిమ్ వ్యవహారం వచ్చినపుడు వాటిని కేసీఆర్ రాజకీయంగా ఉపయోగించుకున్నారన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం, ఉద్యమకారులు, తెలంగాణ వాదులతో చర్చలు జరపలేదని విమర్శించారు. సోనియా ను పిలవడం ఆపి మిగతా పక్షాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపాలన్నారు. రాష్ట్ర చిహ్నం బయటకు వచ్చిన తరువాత రాష్ట్ర బీజేపీ నాయకత్వం సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటుందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ స్పష్టం చేశారు.



# గస్తీ, పెట్రోలింగ్ పెంచాలి

- సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్
- చందుర్తి పోలీస్‌స్టేషన్ తనిఖీ

**చందుర్తి, ప్రజానావ:** మారుతున్న నేరాలకు అనుగుణంగా గస్తీ, పెట్రోలింగ్‌ను పెంచాలని రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం ఆయన చందుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణతో పాటు రిసెప్షన్, జీడీ ఎంట్రీ తదితర రికార్డుల ను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్లలో క్రైమ్ పాట్రాన్స్, ఫంక్షనల్ వర్టీకాల్స్ పనితీరు కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదు ల్లో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24గంటలు గస్తీ నిర్వహించాల న్నారు. సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం దగ్గర ఉంచుకోవాలని, గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా తక్షణమే పైఅధికారుల కు తెలియజేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరూ కృషి చేయాలని సూచించారు. అందరూ విధులు సక్రమంగా నిర్వహించడంతోనే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయన్నారు. ఎస్పీ వెంట సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ 3 నెలలుగా జీతాలు చెల్లించకపోవడం బాధాకరం

### మాజీ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, ప్రజానావ:** కాంగ్రెస్ ప్రభుత్వం 3 నెలలుగా జీతాలు చెల్లించకపోవడం బాధకరమని, కాంగ్రెస్ మాటలు ఒట్టి డొల్ల అని చెప్పడానికి ఇది మరో నిదర్శనమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కాంట్రాక్ట్. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు చెల్లించకపోవడంపై ట్విట్టర్ వేదికగా స్పందించారు. నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం 3 నెలలుగా జీతాలు చెల్లించడం లేదని తెలిపారు. అర్బన్ ప్రై మరీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లు, బస్తీ దవాఖానాలు, తెలంగాణ డయాగ్నోస్టిక్స్ తదితర 78 విభాగాలలో పనిచేస్తున్న 17,541 మంది జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యాలను సం రక్షించేందుకు నిరంతరం కృషి చేసే వైద్య సిబ్బం దికి నెలలుగా జీతాలు చెల్లించకపోవడం ప్రజారో గ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి ఇది అద్దం పడుతున్నదని స్పష్టం చేశారు. ప్రతి నెల 1వ తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని గొప్పలు చెప్పు కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు ఒట్టి డొల్ల అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి 3 నెలల పెండింగ్ జీతంతో పాటు, పీఆర్సీ బకాయిలను తక్షణమే చెల్లించాలని ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల పక్షాన ప్రభుత్వాన్ని హరీష్ రావు డిమాండ్ చేశారు.



# చుక్కారామయ్య ఇంటికి రేవంత్ రెడ్డి

**నల్లకుంట, ప్రజానావ:** సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో అనూహ్యంగా స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయి. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ విద్యావేత్త చుక్కారామయ్య ఇంటికి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారు. చుక్కా రామయ్య ఆరోగ్యం క్షీణించిందని తెలుసుకున్న సీఎం.. నల్లకుం టలోని రామయ్య ఇంటికి చేరకుని ఆయనను పరామ ర్శించారు. రామయ్యతో కాసేపు మాట్లాడి ఆయన యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల కు హాజరు కావాలని రామయ్యను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామయ్యను సీఎం శాలువ కప్పి సన్మానించారు. కాగా, చుక్కా రామ య్య తెలంగాణకు చెందిన ప్రముఖ విద్యావేత్త, సామా జిక ఉద్యమకారుడు, మాజీ శాసనమండలి సభ్యుడు. జనగామ జిల్లా, గూడూరు గ్రామంలో జన్మించిన ఇతను ఐఐటి శిక్షణా కేంద్రం స్థాపించడం కోసం హైదరాబాదుకు వచ్చాడు. ఐఐటీ శిక్షణలో మంచి పేరు సంపాదించి ఐఐటి రామయ్య అని పేరు తెచ్చుకున్నాడు. హైదరాబాదులోని నల్లకుంటలో ఈ శిక్షణా కేంద్రం ఉంది.






# క్రీడలతోనే మానసికోల్లాసం

**బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు**

**చందుర్తి, ప్రజానావ:** క్రీడలతో మానసికోల్లాసం పెంపొందుతుందని, యువత క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. గురువారం ఆయన చందుర్తి మండ లం మల్యాల గ్రామంలో జరిగిన క్రికెట్ ప్రీమి యం లీగ్ సీజన్-1 ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో రాణించి మం డల, జిల్లా, రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందా లని సూచించారు. యువత చెడు అలవాటు లకు బానిసకాకుండా, క్రీడల్లో రాణించాల న్నారు. అనంతరం గెలుపొందిన కోనరావుపేట జట్టుకు ప్రైజ్ మనీగా రూ.20వేలతో పాటు ట్రోఫీని అందజేశారు. రన్నరప్ గా నిలిచిన మల్యాల జట్టుకు రూ.10వేల ప్రైజ్ మనీ అందజేశారు. దాదాపు నెల రోజుల నుండి జరుగుతున్న ఈ టోర్నీ లో 45 జట్లు పాల్గొనగా, విజేతగా కోనరావుపేట మండల జట్టు, రన్నరప్ గా మల్యాల జట్టు నిలిచిందని టోర్నీ నిర్వాహకులు ఈర్లపల్లి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, వైస్ ఎంపీపీ అబ్రహం, ఎంపీటీసీ రమేశ్ రావు, పాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సీనియర్ నాయకులు రమేశ్, శ్రీనివాస్, కమలాకర్, రవి ఉన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ కుటుంబం జైలుకెళ్లడం ఖాయం

### టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వహకులు కోట శ్రీనివాస్ గౌడ్

**సికింద్రాబాద్, ప్రజానావ:** ఫోన్ ట్యాపింగ్ కేసులో త్వరలోనే కేసీఆర్ కుటుంబం జైలుకెళ్లడం ఖాయమని ఓయూ జేఏసీ, తెలంగాణ ఉద్యమ నాయకులు, టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వహకులు కోట శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. రాచరిక పోకడలతో ఉన్న రాష్ట్ర రాజ ముద్రను తొలగించి తెలంగాణ ప్రజల త్యాగాలకు చిరునామాగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రాజముద్రను ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు. రాజముద్ర తో పాటు, ప్రజా ఉద్యమ ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా రాష్ట్ర గీతం ఉండేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళుతుంటే ఆయన పట్ల విమర్శలు చేయడం కోట శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి ప్రజా పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణ అస్తిత్వ పోరాటానికి చిహ్నం టీజీ అని, కేసీఆర్ దాన్ని తీసేసి టిఎస్ గా పెట్టడం బాధాకరం అన్నారు. తెలంగాణలో ప్రతి ఉమ్మడి జిల్లాకి ఒక పోరాట చరిత్ర ఉందని, దానిని తుడిపేసి ఎటువంటి శాస్త్రీయ పరమైన చర్చ లేకుండా కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి జిల్లాల చరిత్రను, అస్తిత్వాన్ని కేసీఆర్ తన పాలనలో ధ్వంసం చేసాడన్నారు. కేసీఆర్ ఎంచుకున్న రాజముద్రలో, తెలంగాణ తల్లి విగ్రహంలో ఎక్కడ కూడా ప్రజల ఉద్యమ, మట్టి తల్లుల ఆనవాళ్లు ప్రతిబింభించలేదన్నారు. తెలంగాణలో అణువణువూ అమరుల త్యాగల గుర్తులే కనబడతాయని, అలాంటి గుర్తులు లేని రాచరికపు పోకడలు ఉన్న రాజ ముద్ర ఎందుకని ప్రశ్నించారు. దొర అహంకారం ఒక దళితుడు రాసిన పాటను పదేండ్లు రాష్ట్ర గీతంగా లేకుండా ప్రజల్ని మభ్యపెట్టాడని చెప్పారు. గతంలో జయ జయహే గీతాన్ని రమణ అనే రాయలసీమ అతనితో కేసీఆర్ పాడించాడని గుర్తు చేశారు. గడిచిన పదేండ్లలో సీమాంధ్ర పెట్టుబడే రాష్ట్రాన్ని శాశించిందని, బీఆర్ఎస్ భవన్ కట్టే పని శ్రీకాకుళం మేస్త్రీలకిచ్చిన కేసీఆర్, సచివాలయం కాంట్రాక్ట్ మధ్యప్రదేశ్ కాంట్రాక్టర్‌కి, యాదగిరిగుట్ట పునరుద్ధరణ ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయికి, కాళేశ్వరం కాంట్రాక్ట్ మేఘా కృష్ణారెడ్డికి అప్పగించారన్నారు. ఏ ప్రాంతం అని తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్‌గా సమంతను పెట్టారో కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. ప్రజలు కోరుకున్నట్టుగా రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ముందుకు పోతుంటే కుట్రలు మొదలు పెట్టారన్నారు. ఫోన్ ట్యాపింగ్ లో భుజంగ రావు ఇచ్చిన కన్ఫెషన్ స్టేట్మెంట్ ను పక్కదారి పట్టించి, కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావు లను కాపాడే ప్రయత్నంలో కొందరు యూట్యూబ్, ఫేస్‌బుక్‌లో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను దాని వెనుక ఉన్న నాయకులందరిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెంచాల సతీష్, వెంకట్‌నాయక్, పవన్, జశ్వంత్, కొరివి బాలకృష్ణ, నాంపల్లి వెంకటరమణ, రాము, కొంపల్లి వినయ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ఉరేసుకొని యువతి మృతి

**వీర్నపల్లి, ప్రజానావ:** వీర్నపల్లి మండలం బాబాయ్ చెరువు తండాలో మమత(21) అనే యువతి అనుమానాస్పదంగా ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతికి ఓ యువకుడు కారణమంటూ కుటుంబ సభ్యులు అతని ఇంటిని పూర్తిగా ధ్వంసం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు.



# ఘనంగా శకట బ్రాహ్మణోత్సవం

**నారాయణఖేడ్, ప్రజానావ:** నారాయణఖేడ్ మండల పరిధిలోని భక్త లక్ష్మాపూర్ గ్రామంలో మాణిక్య ప్రభు దేవాలయం భక్తులు ఘనంగా శకట బ్రాహ్మణోత్సవాన్ని( బండ్లు తిప్పుట) భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం మాణిక్య ప్రభు జాతర ప్రారంభమైన దృశ్య స్వామివారికి బోనాలు సమర్పించిన భక్తులు గురువారం ఆల యం చుట్టూ బండ్లను తిప్పి తమ మొక్కులను తీర్చుకున్నారు. శుక్రవారం జాతర సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పి స్తామని ఆలయ నిర్వహణ కమిటీ పేర్కొన్నారు. శకట బ్రాహ్మణోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తాజా మాజీ సర్పంచ్ బోయిని కవిత రమేష్, మాజీ ఎంపీటీసీ ఆకుల స్వప్న శ్రీనివాస్, కురుమ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓడిపోయే వాళ్లు కవ్వింపు చర్యలకు పాల్పడతారు : నాగబాబు

**హైదరాబాద్, ప్రజానావ:** ఏపీలో జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో, పార్టీ శ్రేణులను ఉద్దేశించి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు సందేశం వెలువరించారు. పోలింగ్ సందర్భంగా సమర్థవంతంగా వ్యవహరించిన రాష్ట్రంలోని జనసేన నేతలు, కార్యకర్తలు, వీర మహిళల కు... ముఖ్యంగా పిఠాపురం జనసైనికులు, వీరమహిళలకు, కూటమిలో ఉన్న ప్రతి ఒక్క నాయకుడికి, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని అన్నారు. ఇవాళ కూటమి విజయానికి చేరువలో ఉందని, వైసీపీ పరాజయం అంచుల్లో ఉందని నాగబాబు పేర్కొన్నారు. ఎప్పుడైనా ఓ మనిషి ఓటమి పాలవుతున్నట్టు తెలియగానే, వాళ్లలో ఒకరకమైన ఫ్రస్ట్రేషన్ ఉంటుందని, హింసాత్మక చర్యలకు పాల్పడేందుకు సిద్ధమవుతుంటారని అన్నారు. "ఈ సంద ర్భంగా జనసైనికులకు, వీర మహిళలకు నా విన్నపం ఏంటంటే... మనం ఓట్ల లెక్కింపు సమయంలో సంయమనం పాటిం చాలి. ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి, పోలీసులకు సంపూర్ణంగా సహకరిద్దాం. వైసీపీ కవ్వింపు చర్యలకు ప్రతిస్పందించ వద్దని మిమ్మల్ని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాను. ఎందుకంటే... ఏమీ లేని ఆకు ఎగిరెగిరి పడుతుంది... అన్నీ ఉన్న ఆకు అణిగిమణిగి ఉంటుంది అన్నట్టు మనంద రం సైలెంట్ గానే ఉందాం. ప్రజాస్వా మ్యానికి వ్యతిరేకంగా మనమేమీ చేయొద్దు. తద్వారా మన ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టుకుందాం. రేపు రాబోతున్నది కచ్చితంగా మన కూటమి ప్రభుత్వమే. కాబట్టి, ఓడిపో యే వాళ్లు పాల్పడే కవ్వింపు చర్యలకు, అల్లర్లకు జనసైనికులు, వీర మహిళలు ప్రతిస్పందించవద్దు" అంటూ నాగబాబు విజ్ఞప్తి చేశారు.





# సెన్సార్ ఎర్రర్ వల్లే ఢిల్లీలో 52.9 డిగ్రీల ఉష్ణోగ్రత : ఐఎండీ

**ఢిల్లీ మే 30 :** నిన్న ఢిల్లీలోని ముంగేశ్ పూర్ లో సెన్సార్ తప్పిదాల వల్లే 52.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు ఐఎండీ క్లారిటీ ఇచ్చింది. 'సెన్సార్ ఎర్రర్ లేదా లోకల్ ఫ్యాక్టర్ వల్ల 52.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైం ది. డేటా సెన్సార్లను పరిశీలించి అధికారికంగా ఈ ప్రకటన చేస్తున్నాం' అని తెలిపింది. కాగా ఢిల్లీలో అంత ఉష్ణోగ్రత నమోదైందంటే నమ్మశక్యంగా లేదని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు కూడా ట్వీట్ చేశారు.



## మూఢ నమ్మకాలతో
# మోసం చేస్తే కఠిన చర్యలు

- సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్
- జిల్లావ్యాప్తంగా 9మంది బైండోవర్, 11మందిపై కేసులు

**సిరిసిల్ల, ప్రజానావ :** మూఢనమ్మకాలు, మంత్రాలు, చేతబడుల పేరుతో ప్రజలను మోసం చేస్తే చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటామని సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. జిలాల్లో మూఢనమ్మకాలు, మంత్రాలు, చేతబడుల కి సంబంధించిన పలు ఫిర్యాదులు రావడంతో గురువారం నాడు ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గొట్టే రవీందర్ (కోనారావుపేట్), గొట్టే రామకృష్ణ (చందుర్తి), గొట్టే దయాకర్ (కోనారావుపేట్), మహమ్మద్ మజర్ అలీఖాన్, అన్నలదాస్ దశరథం (తంగళ్లపల్లి), కంపెల్లి మహేశ్ (తంగళ్లపల్లి), నడికుల నాగేంద్ర (నామపూర్), టేకు నర్సయ్య (బాబాజీ నగర్, పెద్దూర్), కడమంచి దుర్గయ్య (బాబాజీ నగర్, పెద్దూర్)లను బైండోవర్ చేయగా, 11 మంది జవ్వాజీ ధనుంజయ్ (కోరేం, బోయినపల్లి), అంబటి నర్సయ్య (రుద్రంగి), బొమ్మేళ మల్లేశం (చంద్రగిరి, వేములవాడ), జగిరి పర్శరాములు (వెంకటాపురం, ఎల్లారెడ్డిపేట్), గొట్టె రామస్వామి (వెంకటాపూర్, ఎల్లారెడ్డిపేట్), గొట్టె వెంకటరాములు (వెంకటాపూర్, ఎల్లారెడ్డిపేట్), గొట్టె శ్రీనివాస్ (వెంకటాపూర్, ఎల్లారెడ్డిపేట్), గొట్టె సురేందర్ (వెంకటాపూర్, ఎల్లారెడ్డిపేట్), గొట్టె శ్రీకాంత్ (వెంకటాపూర్, ఎల్లారెడ్డిపేట్), గొట్టె ప్రవీణ్ కుమార్ (వెంకటాపూర్, ఎల్లారెడ్డిపేట్), కడామంచి రామస్వామి (పెద్దూర్ సిరిసిల్ల టౌన్)లపై కేసులు నమోదయ్యాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవలే తప్ప మూఢనమ్మకాలు, చేతబడి, మంత్రాలు, నమ్మి ఇబ్బందుల్లోకి వెళ్లవద్దని సూచించారు. వీటితో కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయన్నారు. అనారోగ్యం పాలైన వ్యక్తులు భూత వైద్యులను ఆశ్రయించకుండా ఆస్పత్రిలో చేరి వైద్యం చేయించుకోవాలన్నారు. చేతబడి, మంత్రాలు, మూఢ నమ్మకాల పేరుతో ఎవరినైనా ఇబ్బందులకు గురిచేస్తే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు.




# పోలీస్ సిబ్బంది ఆరోగ్యానికి ప్రాధాన్యమివ్వాలి

- సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్
- జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో వైద్యశిబిరం ఏర్పాటు

**సిరిసిల్ల, ప్రజానావ:** పోలీస్ అధికారులు, సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వారి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక చొరవతో తారక రామ హాస్పిటల్ , లక్ష్మీ నరసింహ హాస్పిటల్స్ సిరిసిల్ల వారి అధ్వర్యంలో గురువారం సిరిసిల్ల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ సిబ్బందితో పాటు పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, అప్పుడే విధులు సమర్థంగా నిర్వహించగలరన్నారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యత అని, పోలీసులు రాత్రింబవళ్లు పని చేయడంతో పాటు ప్రతిరోజు ఎన్నో ఆటంకాలు, ఒత్తిడిని ఎదుర్కొంటున్నారన్నారు. సిబ్బందికి మద్దతుగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపులు, యోగా, క్రీడలు నిరహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యమే గొప్ప సంపద అని, పౌరులకు నిష్కళంకమైన సేవలను అందించడంలో ప్రతి పోలీస్ జీవితంలో ఆరోగ్యం ఎలా కీలక పాత్ర పోషిస్తుందో కూడా వివరించారు. పోలీసులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని మరియు వైద్యుల సలహాలను పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్రచారి, మురళీ కృష్ణ , వైద్యులు మహేశ్ (యూరాలజీ), నరేశ్ కుమార్ (ఎంఎస్ జనరల్ సర్జన్), రీనా శర్మిలి (ఎండీ జనరల్ పిజిషియన్), కే.సూర్య (ఎంసీహెచ్ న్యూరో సర్జన్), సాయిరాం (ఎంఎస్ ఆర్థోపెడిక్), డా.అరవింద్ గౌడ్ (గ్యాస్ట్రో), డా.కే లక్ష్మణ్ (క్రిటికల్ కేర్ మెడిసిన్), డీ.రమేశ్ హాస్పిటల్ యాజమాన్యం, సీఐలు రఘుపతి, అనిల్ కుమార్, శ్రీనివాస్, ఆర్ఐలు యాదగిరి, రమేశ్ పోలీస్ సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.




## విత్తనాల కొనుగోళ్లపై
# రైతులకు అవగాహన

**చందుర్తి, ప్రజానావ :** విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మల్యాల క్లస్టర్ ఏఈవో కోమ్ము శారద సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల, కట్టలింగంపేట, కొత్తపేట గ్రామాల్లో గురువారం ఆమె రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈవో మాట్లాడుతూ వానకాలం సీజన్లో వేసే పంటలకు సంబంధించి రైతులు లూజుగా ఉన్న సంచిలోని విత్తనాలను కొనుగోలు చేయరాదని, విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. విత్తన ప్యాకెట్ బిల్లులను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, తీసుకున్న బిల్లు మీద విత్తన కంపెనీ పేరు, విత్తన రకము, బ్యాచ్ నెంబరు, లాట్ నెంబర్ ఉండేలా చూసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ, కాలం ముగిసిన తేదీ చూసుకోవాలని, గ్రామంలో తక్కువ ధరకు , ఎక్కువ ధరకు అమ్మే వారి వివరాలు తమకు తెలపాలని సూచించారు. పక్క రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి ఎవరైనా నకిలీ విత్తనాలు లూజు విత్తనాలు కొని మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఆంధ్రుల కాలికి ముల్లు గుచ్చుకుంటే
# పంటితో తీస్తానన్న మాట యాదికి లేదా?

- ఆంధ్ర మూలాలు ఉన్న వ్యక్తి సంగీతం సమకూరిస్తే తెలంగాణ పాట మైల పడుతదా?
- ఇది దొరగడిల పాట కాదు.. దొరలను దిగంతాలకు తరిమిన మట్టి మాట
- ప్రజల ఆకాంక్షల మేరకే అధికారిక చిహ్నం రూపకల్పన
- రాష్ట్ర అధికారిక చిహ్నం, గీతంపై బీఆర్ఎస్‌ది అనవసర రాద్ధాంతం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రజానావ:** 'ఆంధ్రుల కాలికి ముల్లు గుచ్చుకుంటే పంటితో తీస్తానని కేసీఆర్ అన్నమాట బీఆర్ఎస్ నేతలకు యాదికి లేదా? యాదాద్రి ఆర్కిటెక్ట్‌గా ఆంధ్రా సాయిని నియమించినప్పుడు ఎక్కడ పోయింది మీ పౌరుషం? ఆంధ్ర కోడలు సమంతను తెలంగాణ చేనేత బ్రాండ్ అంబాసిడర్‌గా, ఆంధ్రా అమ్మాయి మంచు లక్ష్మిని తెలంగాణ స్వచ్ఛభారత్ బ్రాండ్ అంబాసిడర్‌గా, రాష్ట్రానికి సంబంధం లేని రకుల్‌ప్రీత్ ని బాలిక విద్యకు బ్రాండ్ అంబాసిడర్ గా కేటీఆర్ నియమించినప్పుడు మీరంతా ఎక్కడికిపోయారు? తెలంగాణ ఆర్తి, గుండెతడి తెలిసిన అణగారిన వర్గానికి చెందిన అందెశ్రీ గీతానికి రాష్ట్ర ప్రభుత్వం పట్టాభిషేకం చేస్తుంటే బీఆర్ఎస్ నేతలు ఎందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు? ఈ గీతానికి ఆస్కార్ అవార్డు గ్రహిత కీరవాణి సంగీతం సమకూరిస్తే మీకొచ్చిన ఇబ్బందేమిటీ' అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన వేములవాడ పట్టణంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్‌కు తెలంగాణపై సోయి లేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమం పేరుతో అధికారంలోకి వచ్చి పదేళ్లు పాలించిన వీరు 'జయ జయ తెలంగాణ'ను రాష్ట్ర గీతంగా చేయలేకపోయారని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ గీతాన్ని రాష్ట్ర గీతంగా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సంకల్పిస్తే అడ్డుపడుతున్నారన్నారు. ఆంధ్రా మూలాలు ఉన్న వ్యక్తి మ్యూజిక్ కంపోజ్ చేస్తే తెలంగాణ పాట మైల పడుతదా.. స్వరాష్ట్రంగా ఏర్పాటై పదేళ్లు అయ్యాక కూడా ఇంకా ప్రాంతీయ పంచాయితీ దేనికి అని ప్రశ్నించారు.

### బీఆర్ఎస్‌గా ఎందుకు మార్చారు?

అధికారం పోయాక కేసీఆర్, కేటీఆర్ తెలంగాణ ప్రజలపై వలకబోస్తున్న ప్రేమను ప్రజలంతా గమనిస్తున్నారని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలపై ఇంత ప్రేమ వలకబోస్తున్న వీరు అసలు పార్టీ నుంచి తెలంగాణ పదం ఎందుకు తీసివేసి భారత రాష్ట్ర సమితిగా ఎందుకు మార్చారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మీరు మీ పార్టీ నుంచి తెలంగాణ పాదం తీసివేసినప్పుడే తెలంగాణ ప్రాంత ప్రజలతో పేగు బంధం తెంపు కున్నారని, అందుకే మొన్నటి ఎన్నికల్లో ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్పారన్నారు.

ఎవరితో స్వర కల్పన చేయించాలో రచయిత అందెశ్రీ ఇష్టమని, రచయితకు స్వేచ్ఛ ఉండొద్దా అన్నారు. 'ఇది దొరగడీల పాట కాదు మీరు చెప్పినట్లు గానం చేయడానికి.. దొరలను దిగంతాలకు తరిమిన మట్టి మాట. మీ మరుగుజ్జు వాదనను మానుకోండి' అని హితవు పలికారు.

### తెలంగాణ వాదం అంటే విశాల దృక్పథం..

తెలంగాణ వాదం అంటే సంకుచిత భావాల సమాహారం కాదని, విశాల దృక్పథం అన్నారు. అందుకే అందెశ్రీకి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛనిచ్చిందన్నారు. పొట్టకూటి కోసం వచ్చిన వాళ్లతో తెలంగాణకు పంచాయితీ లేదని, పొట్టకొట్టే వాళ్లతోనే పంచాయితీ అని ఆనాడే ఉద్యమంలో చెప్పుకున్నామని ఆది శ్రీనివాస్ గుర్తుచేశారు. అస్కార్ అవార్డు గ్రహిత ఎం ఎం కీరవాణి ఏనాడైనా తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించారా.. సమైక్య రాగం ఆలపించారా? కలలకు ఎల్లలు లేవు.. హద్దులు సరిహద్దులు అసలే లేవని స్పష్టం చేశారు. ప్రత్యేక తెలంగాణ తనకు తానుగా సొంత అధికారిక గీతాన్ని ఆమోదించుకుంటున్న సందర్భం. మంచి పండగ రోజు. ఈ పండగ రోజున రాజకీయ వివాదాలను పక్కనపెట్టి యావత్ తెలంగాణ ఒక్కటే అనే నీతిని జగానికి చాటుదామని పిలుపునిచ్చారు.

### రాచరికపు ఆనవాళ్లు లేకుండా..

రాచరికపు ఆనవాల్లు లేకుండా.. తెలంగాణ తిరుగుబాటు తత్వం, శ్రమైక జీవన విధానం, ఒక్కడి మట్టి మనుషుల పోరాటాలు, అస్థిత్వ ప్రతీకలకు ప్రతిబింబంగా తెలంగాణ చిహ్నాన్ని ప్రజలు, ఉద్యమకారులు, మేధావులు, ప్రజా సంఘాల ఆకాంక్షల మేరకు రూపుదిద్దుకుంటుందన్నారు. కాకతీయ కళాతోరణం, చార్మినార్ లు తెలంగాణకు తీపి గుర్తులే అయినా చిహ్నాన్ని కేవలం ఆ రెండు గుర్తులకు పరిమితం చేయడం సరికాదనే ప్రభుత్వం చిహ్నాన్ని విస్తృత పరుస్తుందని చెప్పారు. 'కాకతీయ కళాతోరణం, చార్మినార్ అంటే గౌరవం ఉంది. కానీ ప్రభువెక్కిన పల్లకి కాదోయ్, అది మోసిన బోయవ్వరు? అనే చరిత్ర మనకు ఇప్పుడు కావాలి. వేటగాడి చరిత్ర ఒక్కటే చరిత్ర కాదు..గాయ పడ్డ లేడి పిల్ల చరిత్ర కూడా చదవాలి. అందుకే తెలంగాణ కీర్తి, ఆర్తి, పోరాటం, చైతన్య ప్రతికలకు చిహ్నంలో స్థానం కల్పిస్తున్నాం' అని స్పష్టం చేశారు.

## వేములవాడ రాజన్నకు
# 'వెలిచాల' రూ.10లక్షల విరాళం

**వేములవాడ, ప్రజానావ :** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గురువారం నాడు రూ. 10లక్షల విరాళాన్ని అందించారు. నాడు కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసి ప్రచారంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని కుటుంబ సమేతంగా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. తాను దేవస్థానానికి ఉడతా భక్తిగా రూ. 10 లక్షల రూపాయలు విరాళాన్ని అందిస్తానని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ఆలయ అధికారులకు రూ. 10 లక్షల విరాళాన్ని అందజేశారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.





## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయొద్దని ప్రచారం

**ఖైరతాబాద్, ప్రజానావ:** బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయొద్దనిచ, ఇలాచేస్తే పరిసరాలతో పాటు ఆరోగ్యానికి నష్టమని పారిశుద్ధ కార్మికులు కోరారు. గురువారం జూబ్లీహిల్స్ ఇందిరా నగర్ స్ట్రీట్ నెంబర్ 1, కమలాపురి కాలనీలో డా.కేవీస్ రవికుమార్ హెల్త్ ఆఫీసర్, ఎస్ఎఫ్ఏ, ఆర్పీ వంర్లతో పాటు పారిశుద్ధ కార్మికులు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయడం నేరమని, అందుకు రూ.వేయి జరిమానా కూడా ఉంటుందని స్థానికులకు వివరించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సిరిసిల్ల, ప్రజానావ:** సిరిసిల్ల ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సిరిసిల్ల పట్టణంతో పాటు చంద్రంపేట్, రగుడు, బోనాల, ముష్టిపల్లి, పెద్దూర్, సర్దాపూర్‌లో ఉదయం 6 గం. నుంచి 11గం. వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని సిరిసిల్ల టౌన్ 1,2 ఏఈలు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు.

## రాజన్నను దర్శించుకున్న
# భద్రాచలం ఆలయ ఈఓ రమాదేవి



**వేములవాడ, ప్రజానావ:** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఈఓ ఎల్. రమాదేవి గురువారం వేములవాడ రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి కల్యాణ మండపంలో వేదోక్త ఆశీర్వచనము చేయగా, ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్ లడ్డూ ప్రసాదం అందజేశారు. అంతకుముందు రాజన్న ఆలయ ఈఓ రామకృష్ణకు భద్రాచల శ్రీ రామచంద్ర స్వామి వారి ప్రసాదాన్ని ఈఓ రమాదేవి అందించారు. వీరి వెంట ప్రొటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఆలయ పర్యవేక్షకులు అలీ శంకర్, వరి నరసయ్య, ఆలయ ఇన్‌స్పెక్టర్ సంకెపెల్లి పవన్, సీసీ ఎడ్ల శివసాయి ఉన్నారు.

## రాజన్నకు రూ.1.53కోట్ల ఆదాయం

**వేములవాడ, ప్రజానావ:** వేములవాడ రాజన్న ఆలయం హుండీని గురువారం లెక్కించారు. 28రోజులకు గాను రూ.1కోటి 53లక్షల 48వేల, 267 సమకూరింది. అలాగే 157.300 గ్రాముల బంగారం, 12.500 కిలోల వెండి వచ్చినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. హుండీ లెక్కింపులో ఆలయ ఉద్యోగులతో పాటు శ్రీ భ్రమరాంబిక సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.





## డీసీఎంను ఢీకొట్టిన లారీ
### ఒకరి మృతి

**వేములవాడ, ప్రజానావ:** డీసీఎంను లారీ ఢీకొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందారు. ఈ సంఘటన గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం జిల్లాకు చెందిన లారీ డ్రైవర్ బైరిశెట్టి నర్సింహారావు సిరిసిల్ల నుంచి రామగుండం వైపు రాంగ్ రూట్‌లో వేగంగా వెళ్తుండగా నాంపల్లి గుట్ట వద్ద ఎదురుగా వస్తున్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో డీసీఎంలో ఉన్న తాటిపల్లి బాపురెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే అతడిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. బాపురెడ్డి సిరిసిల్ల పట్టణం సాయినగర్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. సంఘటన స్థలాన్ని డీఎస్పీ నాగేంద్రచారి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# మూడు నెలలుగా చెప్పులు లేకుండా తిరుగుతున్నా

## నటుడు విజయ్ ఆంటోనీ వ్యాఖ్యలు

బిచ్చగాడు' సినిమాతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు తమిళ నటుడు విజయ్ ఆంటోనీ. సంగీత దర్శకుడిగా ఎటువంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి అనంతరం నటుడిగా మారారు. ఇక ఈ నటుడు ప్రస్తుతం 'తుఫాను' అంటూ ప్రేక్షకుల రానున్నాడు. విజయ్ మిల్టన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో శరత్‌కుమార్, సత్యరాజ్, మేఘా ఆకాష్, ధనంజయ, శరణ్య పొన్వన్నన్, మురళీ శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే ఫస్ట్ లుక్ విడుదల చేసిన చిత్రబృందం తాజాగా టీజర్‌ను వదిలింది. అయితే ఈ టీజర్ ఈవెంట్‌లో విజయ్ ఆంటోని చెప్పులు లేకుండా రావడం అందరిని షాక్‌కు గురిచేసింది. ఇక ఇదే విషయంపై విజయ్ అంటోనిని మీడియా అడుగగా విజయ్ స్పందిస్తూ.. నేను గత మూడు నెలల నుంచి చెప్పులు లేకుండా నడుస్తున్నాను. ఇలానే షూటింగ్ వెళుతున్నాను. అయితే ఇలా చూసిన చాలామంది నన్ను ఏదైనా దీక్ష చేస్తున్నారా అని అడుగుతున్నారు. అలాంటిదేం లేదు. ఒకరోజు చెప్పులు లేకుండా నడిచాను. చాలా ప్రశాంతగా అనిపించింది. నాకు నచ్చింది కూడా. చెప్పులు లేకుంగా నడవడం ఆరోగ్యానికి కూడా మంచిది. అందుకు లైఫ్‌లాంగ్ చెప్పులు వేసుకోకూడదని నిర్ణయించుకున్నా అంటూ విజయ్ తెలిపాడు.

# పోలీసులకు ధమ్కీ ఇచ్చిన నివేదిత


దాస్ క దమ్కీ హీరోయిన్ నివేదా పేతురాజ్‌కు సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పోలీసులతో ఆమె గొడవపడుతున్నట్లు ఉన్న ఆ వీడియో చూసినవారంతా తమదైన శైలిలో కామెంట్స్ చేస్తున్నారు. ఇంతకీ అందులో ఏముందంటే.. కారులో ప్రయాణిస్తోన్న నివేదను పోలీసులు ఆపి డిక్కీ ఓపెన్ చేయాలని కోరారు. దీనికి ఆమె అంగీకరించకపోగా కోపంగా మాట్లాడారు. 'రోడ్డు వరకు వెళ్తున్నాను. నా దగ్గర పేపర్స్ అన్నీ కరెక్ట్‌గానే ఉన్నాయి. కావాలంటే చెక్ చేసుకోండి. డిక్కీలో ఏం లేవు. అర్థం చేసుకోండి. ఇది పరువుకు సంబంధించిన విషయం. ఇప్పుడు చెప్పినా మీకు అర్థం కాదు. నేను డిక్కీ ఓపెన్ చేయలేను' అని కోపంగా చెప్పారు. ఇదంతా రికార్డు చేస్తున్న వ్యక్తి ఫోన్‌ను ఆమె లాగేసుకున్నారు. అయితే ఇది చూసిన నెటిజన్లు కావాలనే ఇలా చేశారని కామెంట్స్ చేస్తున్నారు. ఏదైనా ప్రమోషన్స్ కోసం ఇదంతా చేసుండొచ్చని భావిస్తున్నారు. 'మెంటల్ మదిలో' అంటూ టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన నివేద.. చివరిసారి విశ్వక్ సేన్ 'దాస్ కా ధమ్కీ'లో కనిపించారు. ప్రస్తుతం ఏ ప్రాజెక్ట్‌ను ప్రకటించలేదు. దీంతో తన అప్‌కమింగ్ మూవీ కోసం ఇలా ప్రాంక్ చేసి ఉండొచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు.



# నేను మోడీ పాత్రలో నటించడమా

## ఛాన్స్ లేదన్న నటుడు సత్యరాజ్

తమిళ సీనియర్ నటుడు బాహుబలి ఫేమ్ కట్టప్ప సత్యరాజ్ పొలిటికల్ బయోపిక్ చేయనున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. భారత ప్రధాని నరేంద్ర మోదీ జీవితంపై ఓ బయోపిక్ రాబోతుండగా.. ఈ బయోపిక్‌లో సత్యరాజ్ మోదీ పాత్ర పోషించనున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై సత్యరాజ్ ఇటీవలే స్పష్టత ఇచ్చాడు. నరేంద్ర మోదీ బయోపిక్‌లో నేను నటించనున్నట్లు వస్తున్న వార్తలు అబద్ధమని తెలిపాడు. నా ఐడియాలజీ.. మోడీ ఐడియాలజీ వేరని.. ద్రావిడ ఉద్యమ పితామహుడు పెరియార్‌ను ఆరాధించే నేను మోదీ బయోపిక్‌లో నటిస్తారని ఎలా అనుకున్నారు అంటూ సత్యరాజ్ చెప్పుకోచ్చాడు. దీంతో ఈ



వివాదం ముగిసిపోయింది. అయితే తాజాగా ఓ మూవీ ఈవెంట్‌లో పాల్గోన్న సత్యరాజ్ నరేంద్ర మోడీ పాత్రలో నటించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపాడు. తమిళ నటుడు విజయ్ ఆంటోని హీరోగా నటిస్తున్న చిత్రం మలై పిడిక్కత మని తాన్. ఈ సినిమా టీజర్ ఈవెంట్‌లో పాల్గోన్న సత్యరాజ్ మోడీ బయోపిక్‌పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. సత్యరాజ్ మాట్లాడుతూ.. మోదీ పాత్రలో నటించడానికి నన్ను ఎవరూ సంప్రదించలేదు. నిజంను నిజాయితీగా చూపించే నా మిత్రుడు దివంగత దర్శకుడు మణివణ్ణన్ మోడీ బయోపిక్‌కు దర్శకత్వం వహించినట్లయితే నేను ఈ సినిమాలో నటించి ఉండవచ్చు. ఇప్పుడు అతను లేడు కాబట్టి 'వెట్రి మారన్' కానీ లేదా పా.రజిత్ కానీ మరి సెల్వరాజ్లాంటి దర్శకులు ఈ బయోపిక్‌కి దర్శకత్వం వహిస్తే ఇందులో నటిస్తా అంటూ సత్యరాజ్ వ్యంగంగా సమాధానమిచ్చాడు.





# రణ్‌వీర్‌తో ప్రశాంత్‌వర్మ రాక్షసకు బ్రేక్

## అధికారిక ప్రకటన చేసిన చిత్ర బృందం

కొన్ని రోజులుగా ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారిన ..ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా తెరకెక్కనున్న 'రాక్షస' ఆగిపోయింది. మైత్రీ మూవీస్ మేకర్స్‌పై రానున్న ఈ చిత్రంపై తాజాగా టీమ్ అధికారిక నోట్ విడుదల చేసింది. ప్రస్తుతానికి వాయిదా పడిందని.. భవిష్యత్తులో వీళ్లిద్దరూ కలిసి పనిచేయనున్నట్లు తెలిపింది. దీని గురించి ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. 'రణ్‌వీర్ లాంటి ఎనర్జిటిక్ హీరో దొరకడం చాలా కష్టం. ఎంతో టాలెంటెడ్. భవిష్యత్తులో ఆయనతో కలిసి వర్క్ చేస్తాను' అన్నారు. రణ్‌వీర్ స్పందిస్తూ.. 'ప్రశాంత్ ఆలోచనలు మరోస్థాయిలో ఉంటాయి. మేమిద్దరం కలిసి ప్రాజెక్ట్ చేయాలని చర్చించాం. ఫ్యూచర్‌లో తప్పకుండా చేస్తాం' అన్నారు. మైథలాజికల్ టచ్ ఉన్న పీరియాడికల్ డ్రామాగా రూ.200కోట్లతో పాన్ ఇండియా స్థాయిలో దీన్ని తెరకెక్కించాలని మేకర్స్ భావించిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రం ఎందుకు వాయిదా పడిందనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. క్రియేటివ్ డిఫరెన్సెస్ వల్ల ఆగిపోయిందనే రూమర్స్‌ను టీమ్ ఇటీవలే ఖండించడం గమనార్హం. ఇక ప్రస్తుతం ప్రశాంత్ వర్మ 'జై హనుమాన్'తో బిజీగా ఉన్నారు. ఈ ఏడాది ఘన విజయం సాధించిన 'హను-మాన్' కు సీక్వెల్‌గా ఇది రానుంది. 'హను-మాన్' కంటే వందరెట్లు భారీ స్థాయిలో 'జై హనుమాన్' ఉండనుంది. దీని కంటే ముందు 'అధీర', 'మహాకాళి' అని రెండు ప్రాజెక్ట్‌లతో పలకరించనున్నారు.


# యోగిబాబు ప్రధాన పాత్ర లో జోర కైతట్టుంగ

ప్రముఖ హాస్య నటుడు యోగిబాబు ప్రధాన పాత్ర లో 'జోర కైతట్టుంగ' అనే పేరుతో ఓ కొత్త చిత్రం రూపుదిద్దుకుంది. 'తీకులిక్కుం పచ్చై మరం' అనే చిత్రానికి దర్శకత్వం వహించిన వినీష్ మిలీనియం ఈ సినిమాకు డైరెక్షన్ చేస్తున్నారు. వామా ఎంటర్‌టైన్మెంట్ బ్యానరులో జహీర్ అలీ నిర్మాణంలో ఈ చిత్రం తెరకెక్కుతుంది. ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, శక్తి ఫిలిమ్స్ అధినేత శక్తివేలన్ తాజాగా రిలీజ్ చేశారు. జాతీయ అవార్డు గ్రహీత సినిమాటోగ్రాఫర్ మధు అంబాట్ ఛాయాగ్రహణం అందించే ఈ చిత్రానికి ఎడిటింగ్ సాబు జోసెఫ్, నేపథ్య సంగీతం జితన్ రోషన్, సంగీతం ఎస్.ఎన్. అరుణగిరి. యోగిబాబు స్క్రీన్ జర్నీలో ఈ చిత్రం ఒక కీలక మలుపు చిత్రంగా నిలుస్తుందని, చిత్ర నిర్మాణం పూర్తి చేసుకోగా, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా దాదాపుగా పూర్తయ్యాయని దర్శకుడు వినీష్ తెలిపారు. ఇందులో హరీష్ ప్యారెడీ, విక్రమ్ ఫేం వాసంతి, జాహీర్ అలీ, మణిమారన్, శాంతిదేవి, మేనక, నైరా అరువి బాలా, మూర్, శ్రీధర్ తదితరులు నటించారు.



# ఆసక్తికరంగా హరోంహర ట్రైలర్

'యుద్ధం ఎవరితోనైనా సేయొచ్చు.. ఆయుధాలు సేసేవాడితో కాదు' అంటున్నారు సుధీర్‌బాబు. ఆయన హీరోగా నటించిన చిత్రం 'హరోం హర'. జ్ఞానసాగర్ ద్వారక దర్శకుడు. సుమంత్ జి.నాయుడు నిర్మాత. మాళవిక శర్మ కథానాయిక. సునీల్ ముఖ్య పాత్ర పోషించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా గురువారం చిత్ర ట్రైలర్ విడుదల చేశారు. సుధీర్‌బాబు తుపాకీ తయారు చేయడంతో మొదలైన ట్రైలర్ ఆద్యంతం అలరించేలా ఉంది. 1989లో చిత్తూరు నేపథ్యంలో సాగే కథ, కథనాలతో ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది.



# ఆదివాసీల మనుగడ, హక్కులకు భంగం

**పెనుప్రమాదంలోకి నెడుతున్న పాలకులు**



**వరంగల్, ప్రజానావ:** ఆదివాసీలకు ప్రత్యేక రాజ్యాంగ హక్కులు ఉంటాయన్న సంగతి కానరావడంలేదని ఆదివాసి హక్కుల పోరాటసమితి, తుడుందెబ్బ తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి సిద్దబోయిన లక్ష్మినారాయణ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన నాటినుండి పాలనలోనికి వచ్చిన పాలకులు ఆదివాసీలను,వారి నివాస ప్రాంతాలను, వారి రాజ్యాంగ హక్కులను పరిగణంలోనికి తీసుకోలేదని ఆయన ఆరోపించాడు. తెలంగాణ రాష్ట్రంలోని 10 జిల్లాలను ఆశాస్త్రీయంగా 33 జిల్లాలుగా ఏర్పాటు చేసే క్రమంలో ఆదివాసీలను నివాస ప్రాంతాలను ముక్కుచెక్కలు చేసిన క్రమాన్ని ఆదివాసీలు తప్పుపట్టి మాప్రాంతాలను ఒకే జిల్లాలుగా ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలను పెట్టారు. పాలకులు ఆదివాసీల ప్రతిపాదనలను ప్రక్కకు నెట్టి జిల్లాలను ఏర్పాటు చేశారు. ఆ జిల్లాల ఏర్పాటుతో ఐటీడీఏల ద్వారా అభివృద్ధి జరగాల్సిన ఆదివాసీల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. జీవో.ఎంఎస్ నెం.57 ఐటీడీఏల 5వ షెడ్యూల్డ్ ప్రాంతాల పాలన, అభివృద్ధి, ఆదివాసుల వికాసం, పురోభివృద్ధి, కాలనుగుణంగా మారుతున్న ధృక్పధాలకు అనుగుణంగా ఆదివాసీల పరిస్థితిని అంచనావేసి ప్రణాళికలు తయారు చేసే ఐటీడీఏల పాత్ర నామమాత్రంగా మారిపోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 33జిల్లాలను నూతన జోనల్ వ్యవస్థను ఆదివాసీ ప్రాంతాలను కలుపుతూ ఏర్పాటు చేశారు.ఈ జోనల్ వ్యవస్థ ముసాయిదాను రూపొందించే క్రమంలో ఆదివాసీల నివాస ప్రాంతాలను,ప్రత్యేక హక్కులను రాజ్యాంగ రూపకర్తలుప్రతిపాదించి రాజ్యాంగంలో పొందపరిచారన్న సంగతిని మరచిపోయినారన్నారు. ఆదివాసీల ప్రత్యేక స్థితి గతులను పరిగణలోనికి తీసుకోవలన్న సంగతిని మరచిపోయి,సాధారణంగా మైదాన ప్రాంతాలను వర్తించే అంశాలను రూపొందించి, 2018 రాష్ట్రపతి జోనల్ ఉత్తర్వులను పొందింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. ఈ ఉత్తర్వులను అమలు చేయుటకుగాను, జీవో.317ని రూపొందించి నిర్ధాక్ష్యణంగా అమలు చేసి, ఆదివాసీల రాజ్యాంగ పరిమితులను చెదరగొట్టిందన్నారు. ఆదివాసీ నిరుద్యోగులకు ప్రత్యేకంగా జారీ చేసిన ఉద్యోగ కల్పన జీవోలను కనుమరుగు చేసిందన్నారు. ఆదివాసీల హక్కులపై, ప్రాంతాలపై, ప్రాంతాల స్థితిగదులపై ఆదివాసీల పక్షాన రాజకీయ రిజర్వేషన్లతో ఎన్నుకోబడిన ఆదివాసీ రాజకీయ నాయకులు దృష్టిపెట్టడంలేదన్నాడు. ఇప్పటికైన పాలనలోనికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆదివాసీల కోసం ఆలోచన చేయాలని లక్ష్మినారాయణ కోరారు.



# టోల్ బాదుడు తప్పదు

- ఐదు నుంచి ఏడు శాతం పెంచడానికి కసరత్తు
- జూన్ నెలలోనే సిద్ధంగా ఉన్న మోడీ సర్కార్

**న్యూఢిల్లీ, మే 30 :** దేశంలో రోడ్ల కనెక్టివిటీని బాగా పెంచామని, జాతీయరహదారులను విస్తరించామని బిజెపి పదేపదే గొప్పలు చెప్పుకుంటోంది. ఈ క్రమంలో అందుకు తగ్గట్లుగానే పెట్రో ధరలను బాగానే పెంచింది. వాహన ఛార్జీలను పెంచారు. తాజాగా మరోమారు టోల్ వలిచేందుకు కేంద్రం సిద్దంగా ఉంది. వాహనదారులు కూడా అందుకు సిద్దపడాల్సిందే. దేశ ప్రజానీకంపై మరోమారు టోల్‌ఛార్జీ భారం పడనుంది. ప్రస్తుత ధరలపై ఐదు నుండి ఏడు శాతం పెంచడానికి కసరత్తు జరుగుతోందని సమాచారం. లారీ యజమానుల లెక్కల ప్రకారం అన్ని రోడ్లపై కలిపి ప్రతి ఏడాది టోల్‌గేట్ల రూపంలో రూ.17 వేల కోట్లు వసూలు అవుతోంది. దీని ప్రకారం ఐదుశాతం పెంచితే రూ.850 కోట్లు, ఏడుశాతం పెంచితే రూ.1190 కోట్లు భారం పడుతుందని లారీ యజమానుల సంఘం నాయకులు తెలిపారు. ఇది లెక్కల్లో కనిపించేదేనని, కనిపించని భారాలు ఇంకా ఉంటాయని వారు తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే టోల్ ఛార్జీలను బాదేయాలని చూసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల దరిమిలా ఆ నిర్ణయాన్ని వాయిదా వేసుకుంది. ఈ నేపథ్యంలో జూన్ మొదటి వారంలోనే టోల్ పెంపు నిర్ణయాన్ని అమలులోకి తీసుకువచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో 55 జాతీయ రహదారుల్లో 8683.15 కిలోమీటర్ల రోడ్లు ఉన్నాయి. వీటిపై సుమారు 72 వరకూ టోల్‌గేట్లు ఉన్నాయి. ఇచ్ఛాపురం నుండి తడ వరకూ ఉన్న 16వ నెంబరు జాతీయ రహదారిపై 16 టోల్‌ప్లాజాలు ఏర్పాటు చేశారు. 1997లో కిలోమీటర్లుకు రూ.1.50 పైసలు మాత్రమే వసూలు చేస్తామని కాంట్రాక్టర్లతో ఒప్పందం చేసుకున్న కేంద్రం లోని జాతీయ రహదారుల విభాగం ఇప్పుడు కిలోమీటరుకు లారీకి అయితే ఆరు నుండి ఎనిమిది రూపాయలు వరకూ వసూలు చేస్తోంది. కార్లు, బస్సులు, ఇతర వాహనాలకు వాటి స్థాయినిబట్టి కిలోమీటరుకు నాలుగు రూపాయల వరకూ వసూలు చేస్తున్నారు. టోల్‌గేటుకు టోల్‌గేటుకు మధ్య నియమిత దూరం ఉండాలనే నిబంధనను అధికారులు పాటించడం లేదు. కోన్నిచోట్ల టోల్‌గేట్లు 40 కిలోమీటర్ల లోపు ఉంటే కొన్ని చోట్ల 60 కిలోమీటర్ల లోపు ఉన్నాయి. కృష్ణాజిల్లాలో పొట్టిపాడు, కలపర్రు మధ్య 21 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. రోడ్డు నిర్మాణ సమయంలో కాంట్రాక్టులకు తీసుకున్న వారికి ఏదోఒక స్థానంలో టోల్‌గేట్ కట్టబెట్టే పేరుతో ఇష్టారాజ్యంగా అప్పగించేశారు. దీనివల్ల లారీ యజమానులపై ఎక్కువభారం పడుతోంది. టోల్‌గేట్లు కూడా ఒక్క పద్ధతి ప్రకారం వసూలు ఉండటం లేదు. టోల్ ట్యాక్స్‌కు సంబంధించి గతంలో కారు, లైట్, హెవీ వెహికల్ అని మూడు కేటగిరీలు మాత్రమే ఉండేవి. ఇలా అయితే ఎన్ని యాక్సిల్స్ ఉన్నా ఒకే ఫీజు ఉండేది. అయితే రోడ్డు అరుగుదల పేరుతో హెవీ వెహికల్స్‌ను నాలుగు రకాలుగా విభజించారు. సిక్స్ యాక్సిల్, ఎర్త్‌మూవింగ్ ఎక్విప్‌మెంట్స్ అంటూ పెంచుకుంటూ పోయారు. దీంతో టోల్‌భారం పెరిగిపోయింది. ఎంత పెంచినా అ భారం చివరకు వస్తువుల ను రవాణా చేసుకునే సంస్థలు, వ్యక్తుల మీదే పడుతుంది. పెరిగిన టోల్‌కు అనుగుణంగా రవాణా ఛార్జీలను లారీ యజమానులు పెంచుతున్నారు.




# బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికల సందడి

- జూలై 4న ముందస్తు ఎన్నికలకు రెడీ
- పార్లమెంట్ రద్దుతో మొదలైన ప్రచారం

**బ్రిటన్, మే 30 :** బ్రిటన్‌లో త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. జులై 4న ముందస్తు ఎన్నికలకు వెళ్లనున్నట్లు ఆ దేశ ప్రధాన మంత్రి రిషి సునాక్ ఇటీవలే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎన్నికలకు ముందు బ్రిటన్ పార్లమెంట్ రద్దయ్యింది. ఎన్నికల షెడ్యూల్‌కు అనుగుణంగా పార్లమెంట్‌ను గురువారం రద్దు చేశారు. ఇక బ్రిటన్ పార్లమెంట్‌లో మొత్తం 650 మంది సభ్యులు ఉంటారు. పార్లమెంట్ రద్దుతో ఐదు వారాల ఎన్నికల ప్రచారం అధికారికంగా ప్రారంభమైంది. జులై 4న బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నందున అందుకు తగ్గట్లుగా ఏర్పాటు చేస్తున్నారు. గత 14 ఏళ్లుగా బ్రిటన్‌లో కన్జర్వేటివ్ పార్టీ అధికారంలో ఉంది. రెండేళ్ల క్రితం ఆ దేశ ప్రధానిగా భారత సంతతికి చెందిన రిషి సునాక్ బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించారు. అయితే, ప్రధానిగా సునాక్ తీసుకున్న నిర్ణయాలపై సొంత పార్టీ నేతల నుంచే విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు జరగబోయే ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. ఈ ఎన్నికల్లో అధికార కన్జర్వేటివ్ పార్టీకి ఓటమి ఖాయమంటూ అత్యధిక ఒపీనియన్ పోల్స్ అంచనా వేస్తున్నాయి. ఈ ఎన్నికల్లో విపక్ష లేబర్ పార్టీ మెరుగైన ఫలితాలు సాధిస్తుందని అంచనాలు వెలువడు తున్నాయి. నెల 23న ప్రధాని అధికారిక నివాసం '10 డౌనింగ్ స్ట్రీట్' వద్ద వర్షంలో తడుస్తూనే సునాక్ ఎన్నికల తేదీలపై ప్రకటన చేశారు. 'బ్రిటన్ ప్రజలు తమ భవిష్యత్తు ఎలా ఉండాలో ఎంచుకునే సమయం వచ్చింది. ఆర్థిక మంత్రిగా, ప్రధాన మంత్రిగా ఎన్నో విజయాలను సాధించాం. దేశ ప్రజల రక్షణ కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మీకు హామీ ఇస్తున్నా. దేశాధినేత కింగ్‌తో మాట్లాడాను. పార్లమెంట్‌ను రద్దు చేయమని అభ్యర్థించాను. జూలై 4న దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి' అని రిషి సునాక్ వెల్లడించారు.

# విద్యార్థుల జీవితాలతో ఐటీడీఏ చెలగాటం

**తప్పిదాలపై విచారణ చేపట్టాలి : గిరిజన సంఘాలు**

**వరంగల్, ప్రజానావ:** హన్మకొండ, జనగామ, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి, వరంగల్ జిల్లాల ఐటీడీఏ పరిధి పాఠశాలలో, హాస్పిటల్స్,సెల్ఫ్‌మేనేజ్‌మెంట్, హాస్టల్స్, వైటీసీఎస్, పీఈటీసీలలో డీటీడీవోల డిపుటేషన్స్ దందా అంతాఇంత కాదని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి.ఈ డిప్యుటేషన్స్‌కు ప్రధాన కారణం గిరిజన సంక్షేమ శాఖ కమిషనరేనని ఆ సంఘం ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ఈ ఆరు జిల్లాలోని పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందంటున్నారు. అక్కడి పాఠశాలల పరిస్థితిని తెలుసుకోకుండ క్రింది స్థాయి అధికారులు ఇచ్చే తప్పుడు నివేదికలు చూసి ఇదే వాస్తవమని ప్రకటించడం విచారకమని గిరిజన సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నియబంధనలకు విరుద్దంగా డిప్యూటేషన్స్ కొనసాగుతున్నాయని అనేక మార్లు గిరిజన సంఘాలు ఫిర్యాదు చేసిన గిరిజన సంక్షేమం ఉన్నతాధికారులు నోరుమెదపక పోవడం విడ్డూరంగా ఉందని వారు వాపోతున్నారు.ఈ డిప్యూటేషన్స్ కారణంగా ఈ ఆరు జిల్లాల్లోని గిరిజన బాలుర, బాలికల పాఠశాలలో ఎన్‌రోల్‌మెంట్, 10వ తరగతి ఫలితాలపై ప్రభావం చూపుతున్నాయని వారు అంటున్నారు. దీంతో పాఠశాలలపై నమ్మకాలు పోతున్నాయి.ఇలా గిరిజన సంక్షేమశాఖ అధికారులు ఇష్టారాజ్యంగంగా వ్యవహరించటం మూలంగా గిరిజన విద్యార్థుల భవిష్యత్తు గందరగోళంలో పడుతుందని ఆదివాసి, గిరిజన సంఘాలు వాపోతున్నాయి.



# ఆదిలాబాద్‌లో పత్తి రైతుల ఆందోళన

- విత్తనాల కోసం మూడోరోజూ రోడ్డెక్కిన రైతులు
- పంజాబ్ చౌక్‌లో ఆందోళనతో ట్రాఫిక్ జామ్
- రైతులకు న్యాయచేస్తామని అధికారుల హామీతో విరమణ

**ఆదిలాబాద్, ప్రజానావ:** పత్తివిత్తనాల కోసం రైతుల ఆందోళన కొనసాగుతోంది. ఆదిలాబాద్‌లో వరుసగా మూడోరోజూ రైతులు విత్తనాల కోసం రోడ్డెక్కారు. అయితే పలు జిల్లా ల్లో విత్తన సంక్షోభం నెలకొన్నది. విత్తనాల కోసం రైతుల వెతలు అన్నీ ఇన్నీ కావు. పచ్చిరొట్ట విత్తనాలనే పంపిణీ చేయలేక రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. జనుము, జీలుగ, పచ్చి రొట్ట విత్తనాలు ఇవ్వలేని ప్రభుత్వం ఎరువులు, విత్తనాలు సరిపడా ఇస్తుందా..అని రైతులు ప్రశ్నిస్తున్నా రు. తాజాగా పత్తి విత్తనాలకొరతపై రైతుల ఆగ్రహం వ్యక్తంగా చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో వరుసగా మూడో రోజు విత్తనాల కొరతతో అన్నదాతలు ఇబ్బంది లు పడుతున్నారు. వ్యాపారులు ఒక్కో రైతుకు రెండు ప్యాకెట్లు మాత్రమే సరఫరా చేస్తున్నారు. విత్తనాల పంపి ణీ, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆదిలాబాద్ పట్టణం లోని పంజాబ్ చౌక్‌లో రైతులు ధర్నా చేపట్టారు. దీంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. సమస్యను పరిష్కరించే వరకు ఆందోళన విరమించే ప్రసక్తే లేదని రైతులు తేల్చి చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విత్తనాల కొరత తీర్చాలని డిమాండ్ చేస్తున్నారు. డిమాండ్ ఉన్న ప్రముఖ కంపెనీ పత్తి విత్తనాలను హోల్‌సేల్ వ్యాపారి మరో దుకాణానికి తరలించడం ఆదిలాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. మూడు రోజులుగా రైతులు బారులు తీరి ఆ కంపెనీ విత్తనాల కోసం ఇబ్బందులు పడుతుండగా గురువారం ఆదిలాబాద్ పట్టణం కిసాన్ చౌక్‌లోని నిఖిల్ ట్రేడర్స్ విత్తనాల దుకాణం నుంచి వాహ నంలో 160 బ్యాగులను ఇచ్చోడ కేంద్రానికి తరలిస్తుం డగా రైతులు అడ్డుకున్నారు. రోజంతా లైన్లో నిల్చుంటే రెండు పత్తి విత్తన బ్యాగులు కూడా దొరకడం లేదని, ప్రైవేట్ డీలర్లు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటు డీలర్‌ను నిలదీసిన రైతులంతా పంజాబ్ చౌరస్తా రహదా రిపై బైఠాయించడంతో ఉద్రిక్తత నెలకొంది. వెంటనే డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి పుల్ల య్య అక్కడికి చేరుకొని రైతులను సముదాయించే ప్రయ త్నం చేశారు. హోల్ సేల్ దుకాణం నుంచి ఇచ్చోడ రిటైల్ డీలర్‌కు వే బిల్లుతో సహా పత్తి విత్తనాల ప్యాకెట్లు పం పుతున్నట్టు డీలర్ తెలిపాడు. దీంతో ఆగ్రహించిన రైతులు దొంగచాటుగా విత్తనాల అక్రమ వ్యాపారం సాగిస్తున్నా రని నిలదీశారు. నిఖిల్ ట్రేడర్స్ నుంచి పత్తి విత్తనాల తరలింపు వ్యవహారంపై లోతుగా విచారణ జరుపుతు న్నామని, కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. నిజంగానే బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. డీలర్ల ఆగడాలపై దర్యాప్తు జరిపిస్తామని అధికారి పుల్లయ్య భరోసా ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.

# రైలు కిందపడి ఇద్దరు మృత్యువాత

**నల్లగొండ, ప్రజానావ :** నల్లగొండ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. గూడ్స్ రైలు కింద పడి ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివాహేతర సంబంధమే వీరిని ఆల్మహత్యకు పురిగొలిపిందని అనుమానిస్తున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోఇద్దరు రైలుకింద పడి బలవన్మరణానికి పాల్పడ్డారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతులు మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం దుర్గానగర్ వాసులుగా గుర్తించారు. వివాహేతర సంబంధమే ఆత్మహత్యకు కారణమని అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఉపాధి కూలీకి వెండినాణేలు లభ్యం

- మట్టి తవ్వుతుండగా రాతిపాత్రలో నాణేలు
- సమాచారం తెలుసుకుని స్వాధీనం చేసుకున్న అధికారులు

**సిద్దిపేట, ప్రజానావ:** ఉపాధి పనులు చేస్తున్న ఓ కూలీకి పురాతన కాలం నాటి వెండినాణేలు లభించాయి. మట్టి తీవ్వుతుండగా ఓ చిన్న డబ్బాలాంటిది దొరికింది. దానిని తెరిచి చూడగా అందులో పాత నాణాలు ఉన్నాయి. సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నర్సాయి పల్లి గ్రామంలో బుధవారం ఈ ఘటన చోటు చేసు కుంది. ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు చేస్తున్న కూలీలకు ఓ రాతి పాత్ర దొరికింది. దీంతో తొలుత రాతి పాత్రను ఓపెన్ చేసేందుకు కూలీలు భయపడ్డారు. కొంతమంది కూలీలు దానిని తెరిచి చూశారు. ఆ పాత్రలో పురాతన కాలం నాటి 25 వెండి నాణెళిలు, రెండు వెండి ఉంగరాలు లభ్యమయ్యాయి. పురాతన నాణెములు దొరికిన విషయాన్ని గ్రామస్తులు బహిర్గతం చేయగా చేర్యాల సీఐ శ్రీను, మద్దూరు తహసీల్దార్ అనంతరెడ్డి, ఎంపీడీవో రామ్మోహన్ తదితర అధికారులు గ్రామానికి చేరుకొని, కూలీలకు దొరికిన నాణెళిలను పరిశీలించారు. ఇవి నిజాం కాలం నాటి నాణెములుగా భావిస్తున్నట్లు తెలిపారు. వాటిని వెంటనే స్వాధీనం చేసుకున్నారు. ఈ నాణెములు, ఉంగరాలను పురావస్తు శాఖకు పంపించనున్నట్లు అధికారులు తెలిపారు.



# లెక్కింపులో అలజడి సృష్టిస్తే తక్షణమే అరెస్ట్

**హెచ్చరించిన సీఈసీ ముఖేశ్ కుమార్ మీనా**

**మచిలీపట్నం, ప్రజానావ:** ఓట్ల లెక్కింపు సమయంలో ఎవరై నా కౌంటింగ్ కేంద్రంలో అలజడి సృష్టిస్తే తక్షణమే వారిని అరెస్టు చేస్తామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా హెచ్చరించారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాలాజీ, జిల్లా పోలీసు అధికారి అద్నాన్ నయీమ్ అస్మితో కలిసి ఆయన పరిశీలించారు. ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు, కౌంటింగ్ కేంద్రం భద్రతను పరిశీలించామని మీనా తెలిపారు. ఓట్ల లెక్కింపులో పాల్గొనే సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చామన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, సీఆర్‌పీఎఫ్ దళాలు భద్రతను పర్యవేక్షిస్తుంటాయని చెప్పారు. ఎన్నికల ఫలితాల తర్వాత జిల్లాలోని కొన్ని గ్రామాల్లో పోలీస్ పికెటింగ్ ఉంటుందన్నారు. ఫలితాల తర్వాత ర్యాలీలు నిర్వహించకూడదని స్పష్టం చేశారు.

# రెండో రౌండ్‌లోనే ముగిసిన సింధు పోరాటం



**పారిస్ :** పారిస్ ఒలింపిక్స్ 2024 ముంగిట భారత స్టార్ షట్లర్ పీవీ సింధు పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. సింగపూర్ ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 750 టోర్నీలో సింధు పోరాటం రెండో రౌండ్‌లోనే ముగిసింది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ పోరులో సింధు 21-13, 11-21, 20-22 తేడాతో వరల్డ్ నెంబర్ 3 ర్యాంకర్ కరోలినా మారిన్(స్పెయిన్) చేతిలో పోరాడి ఓడింది. గంటా 8 నిమిషాలు పాటు సాగిన ఈ పోరులో పీవీ సింధు విజయం కోసం ఆఖరి వరకు పోరాడింది. తొలి గేమ్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన సింధు పూర్తి ఆధిపత్యం చెలాయించింది. దాంతో 21-13తో తొలి గేమ్‌ను సొంతం చేసుకుంది. కానీ రెండో గేమ్‌లో పుంజుకున్న రియో ఒలింపిక్స్ విజేత కరోలినా మారిన్ వరుస పాయింట్లతో చెలరేగింది. సింధుకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా పూర్తి ఆధిపత్యం చెలాయించిన స్పెయిన్ షట్లర్.. 11-21 తేడాతో రెండో గేమ్‌ను సొంతం చేసుకుంది. దాంతో డిసైడర్ గేమ్ ఆడాల్సి రాగా.. ఈ వరల్డ్ బెస్ట్ షట్లర్ హోరాహోరీగా తలపడ్డారు. మధ్యలో పుంజుకున్న సింధు వరుసగా పాయింట్లు సాధించి 18-15 తేడాతో ఆధిక్యంలో నిలిచింది. దాంతో సింధు విజయం లాంఛనమేనని అంతా భావించారు. కానీ అనూహ్యంగా పుంజుకున్న కరోలినా మారిన్ వరుస పాయింట్లతో 20-22తో గేమ్‌ను సొంతం చేసుకోవడంతో పాటు మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. మరో రెండు నెలల్లో పారిస్ ఒలింపిక్స్ ప్రారంభం కానుండగా.. సింధు వరుస వైఫల్యాలు బ్యాడ్మింటన్ అభిమానులను కలవరపాటుకు గురి చేస్తున్నాయి.

## అంబటి రాయుడి భార్య, కూతురికి
# అత్యాచారం బెదిరింపులు

- ఆర్‌సీబీ, కోహ్లీపై గత కొన్ని రోజులుగా రాయుడు విమర్శలు
- రాయుడు ఫ్యామిలీని బెదిరిస్తూ విరాట్ ఫ్యాన్స్ పోస్టులు
- ఇన్‌స్టా వేదికగా తెలియజేసిన రాయుడు ఫ్రెండ్ సామ్ పాల్



**హైదరాబాద్ స్పోర్ట్స్:** చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) మాజీ ఆటగాడు అంబటి రాయుడు గత కొన్ని రోజులుగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), విరాట్ కోహ్లీపై విమర్శలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఆర్‌సీబీ, కోహ్లీ అభిమానులు తాజాగా రాయుడు కుటుంబంపై బెదిరింపులకు పాల్పడినట్టు తెలుస్తోంది. ఐపీఎల్ 2024లో ఓ కీలక మ్యాచులో ఆర్‌సీబీ చేతిలో సీఎస్‌కే ఓటమి పాలైంది. ఆ మ్యాచ్‌లో విజయంతో బెంగళూరు ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లింది. ఈ మ్యాచ్ తర్వాతి నుంచి రాయుడు ఆర్‌సీబీపై సోషల్ మీడియా వేదికగా విమర్శలకు దిగాడు. అంతటితో ఆగకుండా ఈసారి టోర్నీలో అత్యధిక పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ సొంతం చేసుకున్న కోహ్లీపై కూడా పరోక్షంగా విమర్శలు గుప్పించాడు. ఆరెంజ్ క్యాప్ గెలిచినంత మాత్రానా.. ఐపీఎల్ ట్రోఫీ గెలవలేరు అని విరాట్‌ను విమర్శించాడు. ఈ కామెంట్స్‌ను బెంగళూరు, కోహ్లీ ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోతున్నారు. తమ అభిమాన క్రికెటర్‌నే అవమానిస్తావా అంటూ రాయుడు కుటుంబాన్ని టార్గెట్ చేసినట్లు సమాచారం. అతడి కుటుంబానికి బెదిరింపులు వస్తున్నాయని రాయుడు స్నేహితుడు సామ్ పాల్ ఇన్‌స్టా వేదికగా వెల్లడించారు. దీంతో సామ్ చేసిన పోస్టు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.

### పోస్టులో ఏముంది..?


"విరాట్ కోహ్లీపై రాయుడు చేసిన వ్యాఖ్యలకు గాను కొంత మంది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అభిమానులు రెచ్చిపోయి, అతడి కుటుంబంపై దాడి చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే రాయుడు భార్య, 1, 4 ఏళ్ల వయసు గల చిన్నారులపై అత్యాచారం చేసి చంపేస్తామని బెదిరిస్తున్నారు. ప్రతి వ్యక్తికి రాజ్యాంగం కొన్ని హక్కులు కల్పిస్తుంది. వాటిని కొంత మంది కాలరాస్తున్నారు. ఈ విషయంపై పోలీసులు, న్యాయవ్యవస్థ కలగజేసుకుని వారిని కఠినంగా శిక్షించాలి" అని రాయుడు స్నేహితుడు సామ్ పాల్ తన ఇన్‌స్టా పోస్టులో రాసుకొచ్చాడు. ఇదిలాఉంటే.. రాయుడు కుటుంబంపై 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా బెదిరింపులకు పాల్పడిన ఆర్‌సీబీ, కోహ్లీ ఫ్యాన్స్ తాలూకు పోస్టులు నెట్టింట వైరల్ అవుతున్నాయి. వీటిని చూసిన నెటిజన్లు క్రికెట్‌లో విమర్శలు సాధారణ విషయమే. అంత మాత్రాన ఫ్యామిలీని ఇలా టార్గెట్ చేస్తూ బెదిరించడం కరెక్ట్ కాదని కొంత మంది రాయుడికి అండగా నిలుస్తున్నారు.

## భారత్-పాక్ టీ20 పోరుకు ఉగ్ర ముప్పు



**న్యూయార్క్:** చిరకాల ప్రత్యర్థులైన భారత్-పాకిస్థాన్ క్రికెట్ జట్లు సుదీర్ఘ విరామం తర్వాత ముఖాముఖి తలపడుతున్నాయి. టీ20 వరల్డ్ కప్ లో భాగంగా న్యూయార్క్ నగరంలోని మాన్ హట్టన్ లో ఉన్న ఐసెన్ హోవర్ పార్క్ స్టేడియంలో జూన్ 9న సమరానికి దిగనున్నాయి. అయితే ఈ మ్యాచ్ కు ఉగ్రవాదుల ముప్పు పొంచి ఉందన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) స్పందించింది. ఈ టోర్నీలో ఆటగాళ్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపింది. ఈ మెగా టోర్నమెంట్ కోసం అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ప్రణాళిక అమలవుతోందని చెప్పింది. నిరంతరం భద్రతను పర్యవేక్షించేందుకు వరల్డ్ కప్ ఆతిథ్య దేశాల అధికారులతో కలిసి పనిచేస్తుంటామని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా నెలకొనే పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఒకవేళ ఏదైనా ముప్పు ఉందని భావిస్తే అందుకు అనుగుణంగా ప్రణాళికలు రచిస్తామని ఐసీసీ ప్రతినిధి ఒకరు వివరించారు. మరోవైపు ఈ అంశంపై న్యూయార్క్ గవర్నర్ కాథీ హోచుల్ కూడా స్పందించారు. భారత్-పాక్ మ్యాచ్ కు అదనపు భద్రతా చర్యలు చేపట్టాలని న్యూయార్క్ స్టేట్ పోలీసులను ఆదేశించినట్లు చెప్పారు. మరింత మంది పోలీసుల మోహరింపు, అదనపు నిఘా, పూర్తిస్థాయి తనిఖీ ప్రక్రియలను అనుసరించాలని ఆమె సూచించారు. 'ప్రజా భద్రతకే నా తొలి ప్రాధాన్యం. క్రికెట్ వరల్డ్ కప్ పోటీలను ఆద్యంతం సురక్షితంగా, ప్రేక్షకులంతా ఆస్వాదించేలా నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నాం' అని ఆమె పేర్కొన్నట్లు ప్రముఖ క్రికెట్ వెబ్ సైట్ ఈఎస్ పీఎన్ క్రిక్ ఇన్ఫో తెలిపింది. అలాగే మ్యాచ్‌లకు ఉగ్ర ముప్పు ఉన్నట్లుగా విశ్వసించదగ్గ సమాచారం ఏమీ లేదని తమ నిఘాలో తేలినట్లు న్యూయార్క్ గవర్నర్ కార్యాలయం వెల్లడించింది.

## భారత క్రికెటర్ సంచలన పోస్ట్..
# నెట్టింట వైరల్!




**ముంబై:** గాజాలోని రఫా ప్రాంతంపై ఇజ్రాయెల్ దాడుల పట్ల పలువురు సెలబ్రిటీలు 'కళ్లన్నీ రఫా వైపే' అని పోస్టులు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బాలీవుడ్ సెలబ్రిటీల్లో కొందరు ఇప్పటికే పాలస్తీనాకు మద్దతు తెలుపుతూ పోస్టులు పెడుతున్నారు. ఇదే కోవలో భారత క్రికెటర్ రాహుల్ తెవాటియా చేసిన ఓ పోస్ట్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఈ సందర్భంగా అతడు పాకిస్థాన్‌లోని హిందువులపై జరుగుతున్న అఘాయిత్యాల అంశాన్ని లేవనెత్తాడు. 'అందరి దృష్టి పాకిస్థాన్‌లోని హిందువులపై ఉంది' అని తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో తెవాటియా పెట్టాడు. 'All Eyes on Hindus in Pakistan' అంటూ పెట్టిన అతని ఇన్‌స్టా స్టోరీ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. ఇదిలాఉంటే.. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం వల్ల ఎంతో మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారని ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఇజ్రాయెల్-పాలస్తీనా దేశాలు సమన్వయంతో చర్చలు జరిపి ఓ నిర్ణయానికి రావాలని, ఈ మారణహోమాన్ని ఆపాలని కోరుతున్నాయి. అయితే ఈ వ్యవహారంలో కొన్ని దేశాలు ఇజ్రాయెల్ కు మద్దతు పలుకుతోంటే.. మరికొన్ని పాలస్తీనాకు అండగా నిలుస్తున్నాయి.

## టీ20 క్రికెట్‌లో సూర్యకుమార్
# అరుదైన ఘనత!



- రెండోసారి 'టీ20 క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' అవార్డ్
- ఈ ఘనత సాధించిన తొలి భారత క్రికెటర్‌గా రికార్డ్
- టీ20 ర్యాంకింగ్స్‌లోనూ సూర్యకుమార్ నెం.01

**దుబాయ్:** భారత స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ అరుదైన ఘనత సాధించాడు. అతడు 2024 'టీ20 క్రికెటర్ ఆఫ్ ది ఇయర్'గా ఎంపికయ్యాడు. 2023లో టీ20 ఫార్మాట్‌లో సూర్య ప్రదర్శనకుగాను అతడికి ఈ అవార్డు వరించింది. గతేడాది 17 ఇన్నింగ్స్‌ల్లో సూర్య 155.95 స్ట్రైక్ రేటుతో 733 రన్స్ చేశాడు. అంతేకాకుండా ఐసీసీ టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్ జట్టుకు కెప్టెన్‌గా కూడా ఎంపికయ్యాడు. దీంతో ఐసీసీ క్యాప్ అండ్ అవార్డ్ తో దిగిన ఫొటో ఒకటి సోషల్ మీడియాలో బుధవారం షేర్ చేశాడు. 'గ్రేట్‌ఫుల్' అంటూ మిస్టర్ 360 చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును వరుసగా రెండోసారి అందుకున్న తొలి భారత క్రికెటర్‌గా సూర్య నిలిచాడు. ఇక టీ20 ర్యాంకింగ్స్‌లోనూ సూర్య నెం.1 స్థానంలో కొనసాగుతున్నాడు. ప్రస్తుతం 861 రేటింగ్ పాయింట్లతో సూర్య అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఆ తరువాత వరుసగా ఫిలిప్ సాల్ట్, మహ్మద్ రిజ్వాన్, బాబర్ ఆజం, మార్క్రమ్ ఉన్నారు. ఇదిలాఉంటే.. ప్రస్తుతం సూర్యకుమార్ టీ20 వరల్డ్‌కప్‌కి సన్నద్ధమవుతున్నాడు. టోర్నీలో పాల్గొనేందుకు టీమిండియా బృందంతో ఇప్పటికే అమెరికా చేరుకున్నాడు.

### నంబర్ వన్ ర్యాంకుతోనే టీ20 వరల్డ్‌కప్‌లోకి టీమిండియా

టీ20 వరల్డ్‌కప్‌లోకి భారత జట్టు నం.01 ర్యాంకుతోనే అడుగుపెట్టనుంది. తాజాగా ప్రకటించిన ఐసీసీ టీమ్ ర్యాంకుల్లో భారత్ అగ్రస్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. ఆ తర్వాతి స్థానాల్లో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, వెస్టిండీస్, న్యూజిలాండ్ ఉన్నాయి. వీటిలో ఇంగ్లండ్, విండీస్ ఇప్పటివరకు చెరో రెండుసార్లు టీ20 ప్రపంచకప్ ట్రోఫీ గెలిచాయి. ఇక భారత్, ఆసీస్ ఒక్కోసారి టైటిల్ నెగ్గాయి.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. TELTEL02116